నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
గురువారం 21 నవంబర్ 2024 10 పేజీలు

# మల్లన్న సాగర్ కేసీఆర్ ఫామ్ హౌస్ కోసమే



- రంగనాయక సాగర్ కొరకు సేకరించిన భూముల్లో హరీష్ రావు గెస్ట్ హౌస్
- లెక్కతీస్తున్న హరీష్ రావు తొందరపడకు
- 2సార్లు బండి సంజయ్ గెలిచి కేంద్రమంత్రి అయి చిల్లి గవ్వ తేలేదు
- దేశానికి ప్రధానిని అందించిన గడ్డ కరీంనగర్
- కెసిఆర్ అసెంబ్లీకి రా సామి
- నువ్వు చదివిన 80 వేల పుస్తకాల సంగతి నీ సంగతి చూస్తా
- త్వరలోనే కేటీఆర్ ఊసలు లెక్కబెడుతాడు
- ఎగిరెగిరిపడుతున్న కేటీఆర్‌ను చూస్తున్న
- వేములవాడ బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి

సూర్య వేములవాడ

2లో







## కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు లేకుండా చూడాలి

- తెలంగాణ బియ్యానికి ఇతర ప్రాంతాల్లో డిమాండ్
- నిబంధనలు పాటిస్తే సమస్యలు తలెత్తవు
- ధాన్యం సేకరణ ప్రక్రియను ప్రతిరోజు పర్యవేక్షించాలి
- పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్

సూర్య కరీంనగర్ ప్రతినిధి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు రాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ ఆయా శాఖల అధికారులను (మిగతా 2లో)



## జిల్లా పోలీసు కార్యాలయం ప్రారంభం

- వేములవాడ నుండి వర్చువల్‌గా ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఎస్పిని తన సీట్లో కూర్చుండబెట్టిన మంత్రి పొన్నం ప్రభాకర్

8లో

సూర్య రాజన్న సిరిసిల్ల





# మల్లన్న సాగర్ కేసీఆర్ ఫామ్ హౌస్ కోసమే

సూర్య వేములవాడ

కాలువల ద్వారా కేసీఆర్ ఫామ్ హౌస్ కు నీళ్లు మళ్లించడానికే మల్లన్న సాగర్ నిర్మించారని, రంగనాయక సాగర్ కోసం సేకరించిన భూ సేకరణలో భూమిని తన పేరు మార్చుకొని అందులో హరీష్ రావు మంచి వ్యూ కనబడడానికి గెస్ట్ హౌస్ నిర్మించుకున్నాడని వాటికి సంబంధించిన లెక్కలు తీస్తున్నానని హరీష్ రావు తొందరపడవద్దని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి హోదాలో తొలిసారి వేములవాడకు విచ్చేసిన ఆయన గుడి చెరువులో ఏర్పాటుచేసిన ప్రజా పాలన విజయోత్సవ బహిరంగ సభలో మాట్లాడుతూ ప్రజలనే కాదు వేములవాడ రాజన్నను కేసీఆర్ మోసం చేశారని సీఎం ఆరోపించారు. కేసీఆర్ ను గద్దె దించాలని సిరిసిల్ల పాదయాత్రలో నిర్ణయించుకున్నానని, మిడ్ మానేరు నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చానని,ఈ ప్రాంతంలో వాయిదా పడుతూ వస్తున్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. ఈ నెల 30న నీటిపారుదల శాఖ మంత్రి, కరీంనగర్ ఇంచార్జ్ మినిస్టర్ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇక్కడికి వచ్చి ప్రాజెక్టులపై సమీక్షిస్తారని సీఎం చెప్పారు. దేశానికి ప్రధానిని అందించిన గడ్డ కరీంనగరని, పరిపాలన ఎలా ఉంటుందో దేశానికి చూపిన తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావు అని, తెలంగాణ ఇస్తామని సోనియాగాంధీ ఇక్కడి నుంచే ప్రకటన చేశారని, తెలంగాణ బిల్లును ఆమోదింపజేయడంలో కరీంనగర్ బిడ్డ పొన్నం ప్రభాకర్, జైపాల్ రెడ్డి కీలక పాత్ర పోషించారని,కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే ఎంత దూరమైనా వెళ్తుందని,పొన్నం ప్రభాకర్ ను ఎంపీగా గెలిపిస్తే తెలంగాణ రాష్ట్రం సాధించారని, బండి సంజయ్ ను రెండు సార్లు





పార్లమెంట్ కు పంపిస్తే కేంద్ర మంత్రి అయ్యారు కానీ, కరీంనగర్ జిల్లాకు కేంద్రం నుండి చిల్లి గవ్వ అయినా తెచ్చారా? కరీంనగర్ అభివృద్ధి కోసం ఎప్పుడైనా పార్లమెంట్ లో మాట్లాడారా? అంతకు ముందు 3 సార్లు భారాస ఎంపీలను గెలిపిస్తే వాళ్లు కూడా కరీంనగర్ కు చేసిందేమీ లేదని రేవంత్ రెడ్డి విమర్శించారు. సోషల్ మీడియాలో నాలుగు హౌలా పోస్టులు పెట్టి, ఏదో సాధించాం అనుకుంటున్నారని, రానున్న స్థానిక సంస్థలు ఎన్నికల్లో బావ, బామ్మర్దుల భారతం మా కార్యకర్తలు చూసుకుంటారని అన్నారు. పది నెలల్లో 50వేల ఉద్యోగాలు ఇచ్చామని, 10 సంవత్సరాలలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చావో బహిరంగకు చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం పనికిరాకుండా పోయిందని, గతంలో కాళేశ్వరం నీళ్లతోనే పంటలు పండించామని చెప్పుకున్న కేసీఆర్, ఇప్పుడు ఏం మాట్లాడుతాడని, కాళేశ్వరం తో సంబంధం లేకుండా నీళ్ల అందిస్తే రైతులు ఇప్పుడు ఒక కోటి 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించారని అన్నారు. రంగనాయక్ సాగర్, కొండ పోచమ్మ సాగర్ పై నిజనిర్ధారణ కమిటీ వేస్తామని, కొడంగల్ అభివృద్ధి కోసం నారాయణ పేట కొడంగల్ ప్రాజెక్టు పెడితే అందులో పుల్లలు పెడుతున్నారని, పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తుంటే అధికారుల పై దాడి చేస్తే కేసులు పెట్టవద్దా? తెలంగాణ రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టవద్దా? భూ సేకరణ చేయవద్దా?లి 10 ఏళ్ళ గత ప్రభుత్వం భూ సేకరణ చేయలేదా? అభివృద్ధి జరగాలంటే భూ సేకరణ చేయాల్సిందే,భూ సేకరణ చట్టం ప్రకారం తగిన పరిహారం ఇవ్వలేమని, సీఎస్ కు ఆదేశాలు జారీ చేసి భూమి విలువ పెంచి రైతులకు అత్యధిక పరిహారం అందేలా చేస్తామని, పరిశ్రమలు రాకపోతే యువతకు ఉపాధి ఎలా వస్తుందని, నా నియోజకవర్గం పై ఎందుకు కక్ష కట్టారని, ఎక్కడికి వెళ్లినా కుట్ర చేసిన కేటిఆర్ పై చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు లేకుండా చూడాలి

(మొదటి పేజి తరువాయి)

ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి ఖరీఫ్ ధాన్యం సేకరణ, మిల్లులకు తరలింపు, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తదితర అంశాలపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఈనెల 18 నాటికి రాష్ట్రవ్యాప్తంగా 7707 కొనుగోలు కేంద్రాల్లో 14.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. పంటను తూకం వేసిన తరువాత వెంటవెంటనే రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామని వివరించారు. సన్న రకాలకు క్వింటాల్ కు 500 బోనస్అం దిస్తున్నామని.. రైతులు ప్రైవేటు వ్యాపారులకు తక్కువ ధరకు పంటను అమ్ముకొని నష్టపోకుండా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతిరోజు కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తూ.. సమస్యలు ఉంటే పరిష్కరించాలన్నారు. నిర్వాహకులు, మిల్లర్లు నిబంధనలు పాటించేలా చూడాలన్నారు. నిబంధనలు పాటించకుంటే కఠినంగా వ్యవహరించాలని సూచించారు.దొడ్డు రకం, సన్న రకాలకు వేరువేరుగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. సన్న రకం ధాన్యాన్ని గుర్తించేందుకు సిబ్బందికి శిక్షణ ఇవ్వాలన్నారు. సన్న రకం ధాన్యాన్ని గుర్తించేందుకు కొనుగోలు కేంద్రానికి ఒకటి చొప్పున గ్రెయిన్ కాలిపర్ యంత్రం అందించాలన్నారు. సన్న రకం శాంపిళ్లను డిస్ ప్లేగా ఏర్పాటు చేయాలన్నారు.తెలంగాణలో పండించే తెలంగాణ




సోనా ఆర్ఎన్ఆర్ తదితర రకాల బియ్యానికి ఇతర ప్రాంతాల్లో మంచి డిమాండ్ ఉందని .. రాష్ట్ర ప్రజలకు అందించడంతోపాటు ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయనున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు. మిల్లర్లకు పారదర్శకంగా ధాన్యం కేటాయిస్తున్నామన్నారు. రైతులు అందించే ధాన్యంలో కోతలు విధించకుండా చూడాలని పేర్కొన్నారు.రైతులు తొందరపడకుండా.. పొలం కోతకు వచ్చిన తర్వాతే పంటను కోయాలని సూచించారు. పచ్చిగా ఉన్నప్పుడు పంటను కోస్తే ఇబ్బందులు ఉంటాయని వ్యవసాయ అధికారులు రైతులకు చెప్పాలన్నారు. ఈ విషయమై హార్వెస్టర్ల యజమానులకు, రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఆరబెట్టి తప్ప,తాలు లేకుండా కేంద్రానికి తీసుకొచ్చే పంటకు కోతలు లేకుండా,మద్దతు ధర కూడా లభిస్తుందని రైతులకు వివరించాలన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతులు వాన కాలంలో 55% దొడ్డు రకం, 45% సన్న రకాలు సాగు చేశారన్నారు.340 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు.ఇప్పటివరకు 1,23,000 టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు చేరినట్లు పేర్కొన్నారు. మిల్లర్లు, క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయం చేసుకుంటూ రైతులకు ఇబ్బంది రాకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. తూకం వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ (రెవిన్యూ), ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా సహకార అధికారి రామానుజాచారి, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా సివిల్ సప్లై అధికారి నర్సింగరావు, మేనేజర్ రజనీకాంత్, మార్కెటింగ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**రైస్ మిల్ అసోసియేషన్ సభ్యులతో కమిషనర్ సమావేశం..**

జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో బుధవారం పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహన్.. రైస్ మిల్ అసోసియేషన్ సభ్యులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలను సభ్యులు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. గన్ని సంచుల కొరత తీర్చడంతోపాటు బాయిల్డ్ రైస్ మిల్లింగ్ చార్జీలు పెంచాలని కమిషనర్ ను కోరారు.

## నల్ల రిబ్బన్లతో ఏఐఎస్ఎఫ్ నిరసన

సూర్య, హుజురాబాద్




రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్, రియంబర్స్ మెంట్, బకాయిలను విడుదల చేయక పోవడాన్ని నిరసిస్తూ బుధవారం హుజురాబాద్ లో ఏఐఎస్ఎఫ్ నాయకులు నల్ల రిబ్బన్లతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని, కళాశాలలు బందు చేసినా కూడా సీఎం రేవంత్ రెడ్డి పట్టించుకోకపోవడం దారుణం అని అన్నారు. కళాశాలలకు ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో ఇబ్బందులతో కళాశాలలు బంద్ చేసిన కూడా ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేదని అన్నారు. ఇప్పటికైనా స్పంది ంచి వెంటనే నిధులు విడుదల చేయాలని వారు అన్నారు. ఈ కార్య క్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి రాంపెల్లి రోహిత్, నాయ కులు వంశీకృష్ణ, అంజి, సందీప్, రాజు, శ్రీకాంత్, మణికంఠ పాల్గొన్నారు

## బీ.ఆర్.ఎస్. సీనియర్ నాయకుడు మృతి

సూర్య - మానకొండూర్



మానకొండూరు మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు రాపాక రమణయ్య గుండెపోటుతో మరణించాడు.కాగా బుధవారం లక్ష్మీపూర్ గ్రామంలో రమణయ్య భౌతిక కాయానికి బీఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు, మాజీ సుడా చైర్మన్ జి.వి రామకృష్ణారావు నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి ప్రఘాడ సానుభూతి తెలియజేశారు.ఈ పరామర్శలో వీరితోపాటు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి ఎడ్ల సుగుణాకర్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఎడ్ల సతీష్, బీఆర్ఎస్ నాయకులు పురం అనీల్ తదితరులు ఉన్నారు...




## ఘనంగా ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

సూర్య కరీంనగర్ ప్రతినిధి

నగరంలోని శర్మ నగర్లో గల మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల బాలికల పాఠశాలలో గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్ట వేణుగోపాల్ హాజరై, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. మొదటగా పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన సరస్వతి మాత, గ్రంథాలయ పితామహుడు ఎస్సార్ రఘునాథన్ చిత్రపటాలకు పూల మాలలు వేసి జ్యోతి ప్రజ్వలన గావించి... పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని ప్రారంభించారు.. విద్యార్థులు ఏర్పాట్లు చేసినటువంటి పుస్తక ప్రదర్శనను తిలకించి పుస్తకాలకు సంబంధించిన వివరాలను విద్యార్థుల నుంచి అడిగి తెలుసుకున్నారు. వారోత్సవాలు భాగంగా పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన పలు పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ కట్ట వేణుగోపాల్ మాట్లాడుతూ... జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని మా పాఠశాలలో వారం రోజుల పాటు వివిధ కార్యక్రమాలను నిర్వహించామని.. పుస్తక పఠనం ద్వారా విద్యుత్ తో పాటు విజ్ఞానం సమకూడ ంతుందని, ముఖ్యంగా పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే విద్యార్థులకు గ్రంథాలయాలు ఎంతో ఉపయోగంగా ఉంటాయని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కట్ట వేణుగోపాల్ తో పాటు, లైబ్రేరియన్ శ్రీలత, డి.డబ్ల్యు.ఓ. ఉమాదేవి, ఉపాధ్యాయులు అనూష, మహా లక్ష్మి, వనిత, అనిత, సంపూర్ణ,జ్యోతి, ప్రశాంత, సంధ్య, శారద, శృతి, అధ్యాపకులు, విద్యార్థులు ఉపాధ్యాయేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## సమగ్ర సర్వేలో భాగంగా వివరాలను వెల్లడించిన కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు

సూర్య కొత్తపల్లి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర సర్వేలో భాగంగా బుధవారం రోజు ఉదయం కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు నివాసానికి స్థానిక ఎమ్యూనెటర్లు రాగా వారికి పూర్తి వివరాలు అంద చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర సర్వేలు వారు అడిగిన వివరాలను తెలిపినట్లు తెలిపారు. ఆయన వెంట ఆయన వ్యక్తిగత సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు సరస్వతీ దేవాలయాలు

## - జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్

**సూర్య రాజన్న సిరిసిల్ల**

గ్రంథాలయాలు జ్ఞాన సంపదను పంచే సరస్వతీ దేవాలయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ అన్నారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఈ సందర్భంగా నాగుల సత్యనారాయణ గౌడ్,



బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాల ద్వారానే నైతిక విలువలతో కూడిన బావి భారత పౌరులు తయారవుతారని అన్నారు. ప్రపంచంలోని గొప్ప గొప్ప మేధావులు అందరూ గ్రంథాలయాలను నిరంతరం ఉపయోగించుకోవడం ద్వారానే తమ మేధస్సును మెరుగుపరుచుకున్నారని పేర్కొన్నారు. ప్రపంచంలో ఎక్కడైనా సరే జ్ఞానమే అధికారమని, విద్యార్థులు గ్రంథాలయాలను ఉపయోగించుకొని పోటీ పరీక్షలు అనే మెట్లను ఎక్కి విజయ తీరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకులు బి శంకరయ్య, కే మల్లయ్య, కే శ్రీనివాస్, సాయిబాబా, గులాం, రామకృష్ణ, ఉపాధ్యాయులు రమేష్, రాధా కిషన్, పాఠకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతునికి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన

### - హెల్పింగ్ హాండ్స్ యూత్ అసోసియేషన్

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలంలోని అనంతపల్లి గ్రామములో అనారోగ్యం వలన చనిపోయిన కలిగేటి శ్యామల వారి కుటుంబానికి తక్షణ సహాయం కింద గ్రామ మాజీ సర్పంచ్ శ్రీ వంగపల్లి సత్యనారాయణ రెడ్డి 2,000/-రూపాయలు మరియు జాగిరి వీరయ్య గౌడ్ 1000 రూపాయలు సహాయం చేయగా అనంతపల్లి గ్రామంలోని "హెల్పింగ్ హాండ్స్ యూత్ అసోసియేషన్ గ్రూప్ సభ్యులు "మేమున్నాం అంటూ కలిగేటి మధు వాళ్ళ కుటుంబానికి 10,000/- రూపాయలు అందచేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాల శరత్ రెడ్డి, గయిశెట్టి ప్రశాంత్ గారు, జాగిరి రమేష్, ఏముండ్ల రమేష్, గొల్లపల్లి రమేష్, గోడిషెల తిరుపతి, గయిశెట్టి హరీష్, తోడేటి చంటి, గడ్డం వినయ్ కుమార్ గంగాధర లక్ష్మణ్ పాల్గొన్నారు.

## మాజి సర్పంచుల ముందస్తు అరెస్ట్

**సూర్య గంభీరావుపేట**



సీఎం వేములవాడ పర్యటన సందర్భంగా గంభీరావుపేట మండలంలోని మాజీ సర్పంచులను అర్ధరాత్రి పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడం జరిగింది. గ్రామాభివృద్ధి కోసం చేసిన పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాల్సిందిగా లేని యెడల సీఎం ప్రోగ్రామ్ అడ్డుకుంటామని మాజీ సర్పంచులు హెచ్చరించడంతో మంగళవారం అర్ధరాత్రి అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. గ్రామాల అభివృద్ధి ప్రజల కోసం గ్రామాలలో అభివృద్ధి పనులు చేస్తే పెండింగ్ బిల్లులు చెల్లించక అక్రమ అరెస్టులు చేయడం ఎంతవరకు సమంజసం అని మండిపడ్డారు.

## కాంగ్రెస్ నాయకుల బైక్ ర్యాలీ

**సూర్య తంగళ్ళపల్లి**



రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటన సందర్భంగా వేములవాడ పట్టణంలోని బహిరంగ సభకు కాంగ్రెస్ నాయకులు బైకు ర్యాలీగా తరలి వెళ్లారు.ఈ బైక్ ర్యాలీని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జలగం ప్రవీణ్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా తంగళ్ళపల్లి మండలం నుండి అన్ని గ్రామాలలోని కాంగ్రెస్ నాయకులు బైకులతో తరలివెళ్లి సిరిసిల్ల పట్టణం మీదుగా వేములవాడ బహిరంగ సభకు చేరుకున్నారు.మండలంలోని అన్ని గ్రామాల నుండి కాంగ్రెస్ నాయకులు బహిరంగ సభకు ప్రజలను తరలించారు.

## అర్ధరాత్రి బిఆర్ఎస్ నాయకుల అరెస్టులు

**సూర్య ముస్తాబాద్**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లోపర్యటీస్తున్న సందర్భంగా ముస్తాబాద్ మండల బిఆర్ఏస్ నాయకులను అర్ధరాత్రి చలిలో పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసినట్టు బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.అరెస్ట్ అయిన బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బొంపల్లి సురేందర్ రావు,మెంగని మనోహర్,శీలం స్వామి,తడేపు ఏళ్లం, రవీందర్ రెడ్డి,లక్ష్మణ్,శ్రీనివాస్,పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట అగయ్య పోలీస్ స్టేషన్‌లో సంఘీభావం తెలిపారు.

## బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

**సూర్య రాజన్న సిరిసిల్ల**




రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్ట్ చేశారు. బుధవారం జిల్లాలోని వేములవాడలో సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ ఉండడంతో తెల్లవారుజామునే సిరిసిల్ల పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షులు జిందం చక్రపాణితో పాటు పలువురు బి ఆర్ ఎస్ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మాజీ టెక్స్టైల్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరు ప్రవీణ్, సీనియర్ టిఆర్ఎస్ నాయకులు బుల్లి రామ్మోహన్, మాజీ కౌన్సిలర్ గుండ్లపల్లి పూర్ణచందర్, కౌన్సిలర్లు అన్నారపు శ్రీనివాస్,దూస వినయ్, బిఆర్ఎస్వి నాయకులు సబ్బని హరీష్, యువజన విభాగం నాయకులు సుంకపాక మనోజ్, కంచర్ల రవి గౌడ్ తదితరులు పోలీసులు అరెస్టు చేసిన వారిలో ఉన్నారు.

## సీఎం సభకు వెళ్లి వస్తుండగా ఆటో బోల్తా

### - 11 మంది మహిళలకు గాయాలు

**సూర్య కోనరావుపేట**

వేములవాడలో బుధవారం నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి సభకు వెళ్లి వస్తున్న ఆటో బోల్తాపడడంతో 11 మందికి గాయాలయ్యాయి.కోనరావుపేట మండలం ఎగ్లాస్ పూర్ కు చెందిన మహిళలు సీఎం రేవంత్ రెడ్డి సభకు ఆటోలో వెళ్లి వస్తుండగా వేములవాడ బైపాస్ రోడ్‌లో వేరే వాహనం ఆటోను ఢీ కొట్టగా ఆటో బోల్తాపడింది.ఆటోలో ఉన్న 11 మంది మహిళలు గాయపడ్డారు.గాయపడిన వారిలో ఎగ్లాస్ పూర్ కు చెందిన పిల్లి మమత, తాళ్లపెల్లి భూదవ్వ, అంగన్వాడీ టీచర్ హసీనా, సీఏ కవిత, వేములవాడ లాస్య, లత. చెప్యాల లాస్య, కనకలక్ష్మి, చక్రాల పావని, గుంటి లక్ష్మి, తాదూరి లత ఉన్నారు.వీరిని చికిత్స కోసం వేములవాడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. క్షతగాత్రులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరామర్శించారు.

## మహిళా గ్రామైక్య సంఘ భవనం ప్రారంభం

### - న్యాప్స్ కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండల కేంద్రంలోని దోసలగూడెం కాలనీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గ్రామైక్య మహిళా సంఘ భవనాన్ని బుధవారం న్యాప్స్ కాబ్ చెర్మన్ కొండూరు రవీందర్ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షురాలు దేవవ్వ, సువర్ణ, సుధ, సిఏ శైలజ, మాజీ వైస్ ఎంపీ పీ దోసల లత, మాజీ వార్డు సభ్యురాలు ప్రతిభ,మాజీ ఎంపీటీసీ ఎగ దండి స్వామి, నాయకులు గంధ్యాడపు



రాజు, రాజనర్సయ్య, బండ రమేష్, దోసల శంకర్, వికాస్, నారాయణ రావు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటనకు ప్రైవేట్ పాఠశాలలు బంధు

**సూర్య ముస్తాబాద్**

సీఎం సభకు ప్రజలను తరలించాలనే ఉద్దేశ్యముతో మండలములోని అన్ని ప్రైవేట్ పాఠశాలలను బంధు చేసి, అట్టి పాఠశాలల బస్‌లను సభకు ప్రజలను తరలించడానికి వాడుకోవడం చాలా సిగ్గు చేటు అని మాజీ బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు కస్తూరి కార్తీక్ రెడ్డి మండిపడ్డారు.

## మాజీ సర్పంచ్ ముందస్తు అక్రమ అరెస్ట్

**సూర్య కోనరావుపేట**



సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ నేపథ్యంలో కోనరావుపేట మండలానికి చెందిన పలువురు మాజీ సర్పంచులను బుధవారం ఉదయం ముందస్తుగా అదుపులోనికి తీసుకొని పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాల్యాల దేవయ్య మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ సర్పంచ్‌లను, బీఆర్ఎస్ నేతలను అక్రమ అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యాన్ని కూని చేయడమేనని దీన్ని ప్రతి ఒక్కరు ఖండించాలని పిలుపునిచ్చారు రాష్ట్రంలో కాంగ్రెస్ అరాచక పాలన కొనసాగుతుందని పౌర హక్కులను కాలరాస్తుంద న్నారు. గ్రామలభివృద్ధికి అప్పులు చేసి,బంగారం తాకట్టు పెట్టి చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు చెల్లించకపోవడంతో గ్రామాల్లో తిరుగలేకపోతు న్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే తమ పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరారు. ఇక్కడ మాజీ సర్పంచ్ లు వెన్నమనేని వంశీ కృష్ణ రావు,కదిరే శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు గున్నాల లక్ష్మణ్,బాస శ్రీని వాస్, బొజ్జ మల్లేశం, గుగులోతు జగన్ అరెస్ట్ అయిన వారిలో ఉన్నారు.

## చికిత్స పొందుతూ మహిళ మృతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రమాదవశాత్తు నిప్పంటుకొని చికిత్స పొందుతున్న మహిళ బుధవారం మృతి చెందింది. కరీంనగర్ రూరల్ మండలం చేగూర్తి గ్రామానికి చెందిన దుర్గం కొమురవ్వ(50) వంట చేస్తుండగా గత 12వ తేదీన చీరకు నిప్పంటుకొని తీవ్ర గాయాలు పాలయ్యింది. ఆమెకు హాస్పిటల్ లో వైద్యం చేయించారు. చికిత్స పొందుతూ బుధవారం మరణించిందని కుటుంబ సభ్యులు తెలిపారు. కరీంనగర్ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యార్థులకు గ్యాస్ పై అవగాహన సదస్సు

**సూర్య, వీణవంక**



శ్రీ సాయి తిరుమల ఎంటర్ ప్రైజెస్ వారి ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు గ్యాస్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. వీణవంక మండలం ఘన్ముకుల మోడల్ స్కూల్ ఆవరణలో గ్యాస్ వాడకంపై ప్రమాదాలు ఎలా నివారించవచ్చు అని హెచ్.పి గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ గాండ్ల సమ్మక్క విద్యార్థులకు డెమో చేసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మార్కెట్ డైరెక్టర్‌కు సన్మానం

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఎన్నికైన బండారి సదానందంను బుధవారం పద్మశాలి సంఘం నాయ కులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశాలి నాయకులు రాజకీయంగా మరింతగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం సీనియర్ నాయకుడు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సంగెం ఐలయ్య, సంగెం భాస్కర్ పాల్గొన్నారు.

## శ్రీ పాదకా పీఠం నందు అయ్యప్ప స్వాములకు మాలాధారణ

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలోని శ్రీ పాదకా పీఠం నందు బుధవారం అయ్యప్ప స్వాములకు మాలాధారణ కార్యక్రమం పీఠం వ్యవస్థాపకులు ఫణీంధర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 30 మంది అయ్యప్ప స్వాములు, గురుస్వాములు, భక్తులు పాల్గొని భక్తి ప్రపత్తులతో అయ్యప్ప స్వామి వారిని దర్శించుకుని పడి పూజలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ కు ఘన స్వాగతం

**సూర్య, హుజురాబాద్.**

ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ కు బుధవారం రాత్రి హుజురాబాద్ లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. జమ్మికుంటలో ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొని హైదరాబాద్ వెళుతున్న ఎమ్మెల్సీ వెంకట్ కు బస్టాండ్ వద్ద కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు శాలువలతో సన్మానించారు.

# తిట్ల పూరాణాలకు బ్రాండ్ అంబాసిడర్ రేవంత్ రెడ్డి

## - బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు

**సూర్య జగిత్యాల**

తిట్ల పూరాణాలకు బ్రాండ్ అంబాసిడర్ రేవంత్ రెడ్డి అని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు. వరంగల్ వేదికగా బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై సిఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారమ్, ఎమ్మెల్సీ ఎల్.రమణ, మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి చల్మెడ లక్ష్మి నరసింహ రావు, మాజీ జెడ్పీ ఛైర్మన్ తుల ఉమ,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, చైర్ పర్సన్ దావ వసంతసురేష్‌తో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ



తెలంగాణ స్వరాష్ట్ర సాధకుడైన కెసిఆర్‌పై ఇష్టారీతిన కెసిఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తా, మాట లేకుండా కనపడకుండా చేస్తా అంటూ దుర్మార్గమైన మాటలు ముఖ్యమంత్రి స్థాయిలో రేవంత్ రెడ్డి మాట్లాడటం సరికాదన్నారు. ఎల్.రమణ మాట్లాడుతూ జాతీయ ఉద్యమాలు నిర్వహించి సాధించిన తెలంగాణలో పునర్ నిర్మాణ కార్యక్రమాల పేరు మిద కాళేశ్వరం లాంటి ప్రాజెక్ట్, మిషన్ భగీరథ లాంటి తాగునీటి సౌకర్యాన్ని పరిపాలన సంస్కరణలను హైదరబాద్ నగరంలో సచివాలయం,అమరజ్యోతి అనేకమైన కార్యక్రమాలతో భారతదేశంలో ఉన్న అందరి దృష్టి ఆకర్షించే విధంగా పరిపాలన చేసి చూపెట్టారు కెసిఆర్ అన్నారు. ఇప్పటికైనా దూషణలు మాని ప్రజల ప్రేమ పొందండి,మంచి సుపరిపాలన చేయండి,సంపద సృష్టించండి,ఇచ్చిన హామీలను నిలబెట్టుకొండి, మీ అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికి అన్యాయంగా కెసిఆర్‌ని వారి నాయకత్వంలో పని చేస్తున్న నాయకులను తిట్టి నట్టైతే మీకు పుట్టగతులు ఉండవు అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీలు రాంమోహన్ రావు,కోల్ముల రమణ, బిఆర్ఎస్ పార్టీ సారంగాపూర్ మండల సమన్వయ కమిటీ నాయకులు సత్యంరావు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# టాస్కా పోరాట ఫలితంగా వృద్ధుల సంరక్షణ పాలసీ

## - సీనియర్ సిటీజన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్

**సూర్య కోరుట్ల టౌన్**

తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ పోరాట ఫలితంగా కేంద్రప్రభుత్వం వృద్ధుల సంరక్షణ పాలసీనీ రూపొందించడానికి నిర్ణయించినట్లు టాస్కా రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ పేర్కొన్నారు.బుధవారం కోరుట్ల డివిజన్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ కార్యాలయంలో "కేంద్రం వృద్ధుల సంరక్షణ పాలసీ,సంక్షేమ చట్టానికి సవరణలు"అనే అంశంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల డివిజన్ అసోసియేషన్ రూపొందించిన సీనియర్ సిటిజెన్ల చట్టం పుస్తకాలను హరి ఆశోక్ కుమార్ ఆవిష్కరించారు. ఆరుగురు వృద్ధుల కేసుల్లో కొడుకులకు, కోడళ్లకు కౌన్సెలింగ్ చేసి పరిష్కరించారు.



అనంతరం హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ తమ టాస్కా రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహారావు ఆధ్వర్యంలో 33 జిల్లాల టాస్కా సంఘాల సభ్యులు తల్లిదండ్రులు, వృద్ధుల సంరక్షణ,సంక్షేమ చట్టానికి కేంద్రం సవరణలు చేయాలని ప్రధాన మంత్రికి లక్షలాది పోస్టు కార్డులు పంపి ఉద్యమ కార్యాచరణ చేపట్టామన్నారు.ఫలితంగా ఈనెల 16 న కేంద్ర సామాజిక న్యాయ, సాధికారత మంత్రిత్వ శాఖ కార్యదర్శి అమిత్ యాదవ్ వృద్ధుల సంరక్షణ పాలసీని రూపొందించదానికి కేంద్రం నిర్ణయం తీసుకుందని, అలాగే వృద్ధుల సంరక్షణ చట్టానికి సవరణలు చేస్తామని వెల్లడించారన్నారు. జిల్లాలో కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి ఆర్డీవోలు మధుసూదన్, జీవాకర్ రెడ్డి, శ్రీనివాస్‌లు వృద్ధుల నిరాదరణ కేసులను సత్వరం పరిష్కరిస్తూ రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా నిలిచారని వివరించారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం,కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్, ఉపాధ్యక్షుడు ఎం.డి.సైఫోద్దీన్, కోశాధికారి ఎన్.లక్ష్మీ నారాయణ, రాజేశ్వర్,గంగారాం, డివిజన్ మండల,గ్రామ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కళ్ళకు గంతలు కట్టుకుని విద్యార్థుల నిరసన

**సూర్య జగిత్యాల అర్బన్**

పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని కళ్లకు గంతలు కట్టుకొని జగిత్యాల పట్టణంలోని తహసిల్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం ముందు అఖిల




భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం జగిత్యాల జిల్లా కార్యదర్శి మహమ్మద్ అక్రమాలిక్ మాట్లాడుతూ నెల రోజుల్లో బకాయిలు విడుదల చేస్తామని హామీ ఇచ్చిన ఇప్పటికీ కాలేదు. యాజమాన్యాలు ఇప్పటికే బందు ప్రకటించిన నేపథ్యంలో ప్రభుత్వం కూడా చూసి చూడనట్టుగా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ ఉంది. దీని వల్ల పేద డిగ్రీ విద్యార్థుల చదువుల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది. అటు చదువులు కొనసాగించలేక ప్రభుత్వం యాజమాన్యాల మధ్య విద్యార్థుల భవిష్యత్ పై ప్రబావం పడుతుంది. గత ప్రభుత్వం చేసిన తప్పులను రేవంత్ ప్రభుత్వం చేస్తుంది అని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయుటకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల కార్యదర్శి నితిన్ మచ్చ, అధ్యక్షులు తోట రాజేష్, టౌన్ నాయకులు కార్యకర్తలు సోహల్, అరుణ్ కుమార్, నరేష్, రాకేష్ రోషన్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర కార్యదర్శిగా అశోక్ రాథోడ్

**సూర్య బుగ్గారం**



పి ఆర్ టి యు టి ఎస్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా బుగ్గారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన భూక్య అశోక్ రాథోడ్ నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం సంఘం జిల్లా అధ్యక్షులు బోయినపల్లి ఆనందరావు ప్రధాన కార్యదర్శి యాల్ల అమర్నాథ్ రెడ్డిలు ఆయనకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ పి ఆర్ టి యు టి ఎస్ ఉపాధ్యాయ సంఘం అభివృద్ధితో పాటు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్ష, కార్యదర్శులకు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అన్నాడి మోహన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, అనిల్ రావు, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విజయకుమార్, సతీష్ రావులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందంతో పాటు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు ఆయన అభినందించారు.

## బిసిల సమరభేరి పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలోని శివసాయి రెస్టారెంట్‌లో బుధవారం బిసిల సమరభేరి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ నెల 25 న హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం వెంకటేష్, స్టేట్ జనరల్ సెక్రటరీలు టి.నంద గోపాల్, చిగుర్ల శ్రీనివాస్, జిల్లా జనరల్ సెక్రటరీ ఆవారి లత, రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ, బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దండుగుల వంశీ, బి.సి మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా, బిసి సంక్షేమ సంఘం సాంస్కృతిక కార్యదర్శి బొమ్మిడి నరేష్ కుమార్, నియోజకవర్గ అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి, బి.సి సంక్షేమ సంఘం పట్టణాధ్యక్షుడు రాపర్తి రవి, కోటగిరి రాజేష్, చిలుక రాజలింగం, యూత్ కో-ఆర్డినేటర్ హృషికేష్, బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### మార్కండేయ దేవాలయ విగ్రహ

## ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండలంలోని కొత్తపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన దేవాలయనికి బుధవారం శ్రీ శివ భక్త మార్కండేయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని సాంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించి విగ్రహ ప్రతిష్టాపన చేపట్టారు. అనంతరం దేవాలయానికి 50 వేల రూపాయల విరాళం అందజేశారు. ఆలయ అర్చకులు లక్ష్మణ్ కుమార్ కు ప్రత్యేక పూజలు నిర్వహించిస్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలెందర్ రెడ్డి, ఏఎంసి ఛైర్మన్ గుండేటి జితేందర్ రెడ్డి గోపిక, వైస్ ఛైర్మన్ గోళ్ళ తిరుపతి, డైరక్టర్ పోలోజు శ్రీనివాస్,యూత్ అధ్యక్షులు పూదరి రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు గుర్రాల శ్రవణ్ రెడ్డి,తాటిపర్తి శోభారాణి, మాజీ ఎంపిటీసులు తిరుపతి, మంజుల హరీష్ రెడ్డి, పద్మశాలి సంఘము అధ్యక్షులు పురుషోతం కోడి రాజు, దాసరి రవి, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్, సంతోష్, భూమయ్య, రామయ్య సంతోష్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలంలోని అయోధ్య, భూపతిపూర్,బోర్నపల్లీ, కిష్టం పేట్,ఒడ్డె లింగాపూర్,చింతలూర్ గ్రామాలలోని పరిధిలో గల కొనుగోలు కేంద్రాలను, రాయికల్ పట్టణంలోని మార్కెట్ కమిటీ పరిధిలో గల వారి కొనుగోలు కేంద్రాలను జగిత్యాల జిల్లా ఆడిషన్ కలెక్టర్ బిఎస్ లతా పరిశీలించారు.వరి దాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనికి చేసి ఎలాంటి అవకతవకులు జరగకుండా చూడలని అధికారులను ఆదేశించారు. ఆరబెట్టిన ధాన్యాన్ని వెంటనే తూకం వేయాలని అధికారులకు సూచించారు. తప్పతాలు లేకుండా చూడాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాటి పత్తర్లు,మంచినీరు అందుబాటులో ఉండేలా చూడలని సంబంధిత అధికారులకు సూచించారు. వీరి వెంట రాయికల్ తహసిల్దార్ ఎమ్మె.ఏ. ఖయ్యూం, రెవెన్యూ సిబ్బంది, సింగిల్ విండో కార్యదర్శి ఉపేందర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జన గణనకు విధిగా సహకరించాలి

**సూర్య కోరుట్ల టౌన్**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీసీ కులాల, జన గణనకు ప్రజలు సహకరించాలని రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణ రావు అన్నారు. బుధవారం నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని జువ్వా డి భవన్లో జనాభా గణన కోసం వచ్చిన ఉద్యోగులకు కృష్ణారావు కుటుంబ వివరాలను అందజేశారు.రాజకీయ ఉద్యోగాలలో బీసీలకు జనాభా దామా షా పద్ధతిలో రిజర్వేషన్లు అమలు చేయడం కోసమే తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం ఈ నిర్ణయం తీసుకున్నదని జువ్వాడి కృష్ణారావు అన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పూర్వ విద్యార్థి చేయుత

**సూర్య,రాయికల్**



మండలంలోని అల్లిపూర్ గ్రామానికి చెందిన పాఠశాల పూర్వ విద్యార్థి పొలస శ్రీధర్ ఆల్లిపూర్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 300 మంది విద్యార్థులకు ఉచితంగా 60,000ల రూపాయల విలువ గల టీ షర్ట్‌లు అందజేశారు.ఈ సందర్భంగ్గా పూర్వ విద్యార్థిని పాఠశాల ఉపాధ్యాయ బృందం సన్నించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ రాజలింగం యాదవ్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ప్రత్యేక తరగతులను తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి

**సూర్య జగిత్యాల**



ఈనెల 4వ తేదీ ప్రారంభమైన పదవ తరగతి సాయంత్రం ప్రత్యేక తరగతులను జిల్లా కేంద్రంలోని ఓల్డ్ హై స్కూ ల్ లో జిల్లా విద్యాధికారి బి జగన్మో హన్ రెడ్డి తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా వారు సమ్మేటివ్ అసెస్మెంట్ 1 ఫలితాలను విద్యార్థుల అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రకళ, సైన్స్ ఉపాధ్యాయులు ఆనందరావు, విద్యదేవి పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

పెద్దపల్లి

గురువారం 21 నవంబర్ 2024



## వైభవంగా శ్రీ లక్ష్మీ నృసింహస్వామి రథోత్సవం

### - అధిక సంఖ్యలో దర్శించుకున్న భక్తులు

**సూర్య-పెద్దపల్లి రూరల్**

మండలంలోని దేవుని పల్లి గ్రామం లోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి రథోత్సవం బుధవారం అంగ రంగ వైభవంగా నిర్వహించారు. ప్రతి ఏటా కార్తీక మాసంలో జరిగే జాతర కు ఇతర రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ నుండి వచ్చారు. ఆదివారం కావటం తో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. భక్తు లందరూ స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.



**స్వామి వారి ని దర్శించుకున్న ఎమ్మెల్యే ...**

లక్ష్మీ నృసింహస్వామి ఆలయంలో ఆలయ కార్యనిర్వాహక అధికారి శంకర్, అర్చకులు లక్ష్మీ నరసింహా చార్యులు, శ్రీకాంత్ చార్యులు ఎమ్మెల్యే ను ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. తదుపరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయంలో ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఎమ్మెల్యేని ఆశీర్వదించారు. ఎమ్మెల్యే విజయరమణ రావును ఆలయ చైర్మన్ సదానందం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ, ఆలయ అర్చకులు, ఆలయ డైరెక్టర్లు, కమిటీ సభ్యులు, బొక్కల సంతోష్, తలారి సాగర్, శ్రీపతి సుమన్, మాజీ సర్పంచులు, గంట రమేష్, అదేపు వెంకటేష్,పెద్దపల్లి పట్టణ కౌన్సిలర్లు, నూగుళ్ళ మల్లయ్య, బూతగడ్డ సంపత్, బోడ్డుపల్లి శ్రీనివాస్, చిటి అశోక్, గొడ్డేటి రాజయ్య, చంద్రయ్య, గౌస్, గట్టయ్య, వెంకటేష్, అనిల్, కుమార్ భక్తులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.



**జాతర లో పటిష్ట బందోస్తు..**

ఏసీపీ గజ్జి కృష్ణ ఆధ్వర్యంలో జాతరలో పటిష్ట బందోస్తు నిర్వహించారు. సిఐ లు ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ సి ఐ అనిల్ కుమార్ పర్య వేక్షణలో, ఎస్సై లు స్వామి, శ్రీనివాస్, లక్ష్మణ్ మహిళా ఎస్సై లు మౌనిక ఆధ్వర్యంలో భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా పర్యవేక్షించారు.



## 100 శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలి

### - మంథని డీ.ఎల్.పీ.ఓ సతీష్

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఈ నెలాఖరి వరకు అన్ని గ్రామ పంచాయతీలలో వంద శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని మంథని డివిజనల్ పంచాయతీ అధికారి (డీ.ఎల్.పీ.ఓ) కొమ్మెర సతీష్ కుమార్ అన్నారు. రామగిరి మండలం పన్నూరు గ్రామ పంచాయతీ లో ఆకస్మికంగా ఆయన పర్యటించారు. గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలించారు. గ్రామం లో జరుగుచున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శికి తగు సూచనలు జారీ చేశారు. నిరంతరం ఇంటింటా చెత్త సేకరణ జరగాలని సెగ్రేషన్ షెడ్ లో సెగ్రిగేష ను ప్రక్రియ జరిగి, వర్మీ కంపోస్ట్ తయారు చేయాలని అన్నారు. ప్లాస్టిక్ లేదా డ్రై వేస్ట్‌ను అమ్మి



అట్టి డబ్బులు గ్రామపంచాయతీ ఖాతా లో జమ చేయవలని సూచించారు. ఇంటి పన్ను వసూలు నవంబర్ 30, 2024 లోపు 100% పూర్తిచేసి గ్రామపంచాయతీ ఖాతాలో జమ చేయవలసినదిగా ఆదేశించినారు. ట్రేడ్ లైసెన్సులు ఈరోజు రెన్యువల్ చేయమని ఆదేశించినారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి పారిశుధ్య కార్యక్రమాలు అయిన ఫాగింగ్ చేయించడం, బ్లీచింగ్ చల్లించడం, క్లోరినేషన్ చేయించడం తదితర పనులను నిరంతరం జరగాలని ఆదేశించినారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న ట్లువంటి ఇంటింటి కుటుంబ సర్వేను సందర్శించారు. ఈరోజుతో సర్వే పూర్తి చేయాలని, సర్వే చేసిన ఫారం లను మండల పంచాయతీ కార్యాలయంలో అందజేయాలని ఆదేశించారు. తదుపరి గ్రామ పంచాయతీలోని కస్తూరిభా పాఠశాలను సందర్శించి, విద్యార్థుల మంచి, చేడులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులకు తగు సూచనలు జారీ చేసారు. ఈయన వెంట ఎంపీఓ దేవకొండ. ఉమేష్, సెక్రటరీ భూక్య ప్రేమలత, కారోబార్ పెరుమాండ్ల అభి ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దుద్దిల్ల శ్రీను బాబు

**సూర్య ముత్తారం**



నూతన వధూవరులను ఆశీర్వదించిన శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు. ముత్తారం మండల కేంద్రంలోని పింగళి దేవేందర్ రెడ్డి దేవకి దంపతుల కూతురు దివ్య రెడ్డి - పవన్ కళ్యాణ్ రెడ్డి వివాహ వేడుకలో పాల్గొని వధూ వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపా ధ్యక్షులు మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం, మాజీ సర్పంచ్ తూటి రజిత రఫీ, దాసరి చంద్రమౌళి, సత్యనారాయణ రావు, మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

## కలెక్టర్ ను కలిసిన సింగరేణి ఉన్నతాధికారులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థకు చెందిన ఉన్నతాధికారులు బుధవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రాజెక్టు ప్లానింగ్ అండ్ పా జి.వెంకటేశ్వర్ రెడ్డి కలెక్టర్ కు పుష్పగుచ్ఛమిచ్చి సన్మానం చేశారు. సింగరేణి సంస్థ భూసేకరణకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అర్జీ-1 జీఎం డి.లలిత్ కుమార్, ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర్ రావు, ఎస్టేట్ జీఎం నాలజలా రాధాకృష్ణ పాల్గొన్నారు.

## రక్షణ, క్రమశిక్షణ మెరుగైన ఉత్పత్తికి సోపానాలు

### -ఆర్జీ-2 జీఎం బండి.వెంకటయ్య

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-2 ఏరియా జనరల్ మేనేజర్‌గా పదవి భాధ్యతలు స్వీకరించిన తరువాత మొదటి సరిగా ఓసిపి-3లో జీఎం బండి.వెంకటయ్య పర్యటించారు. కృషి భవన్ వద్ద ఉద్యోగులతో ఉత్పత్తి పైన ఆయనమాట్లాడారు. దుర్గాదేవి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వార్షిక లక్ష్యాలు సాధించడానికి 5 నెలలు మాత్రమే మిగిలి ఉన్నందున ఉద్యోగులు కలిసి కట్టుగా ప్రాజెక్టు కేటాయించిన లక్ష్యాల సాధనకు కృషి చేయాలని అన్నారు. భారీ యంత్రాల వద్ద పని చేసేటప్పుడు సూచించిన రక్షణ విధానాలను అవలంభిస్తు, రక్షణతో పని చేయాలని, సీనియర్ ఉద్యోగులు ఉన్న ఈ ప్రాజెక్టు లో క్రమశిక్షణ కలిగిన ఉద్యోగులుగా మెలగ వలసిన అవసరం ఎంతైనా ఉన్నదన్నారు. ఈ సందర్భంగా వారు కృషిభవన్ లోని మెయింటెనెన్స్, డ్రిల్, డోజర్ సెక్షన్ లను పరిశీలించారు. ఈ కార్యక్రమములో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, ప్రాజెక్ట్ అధికారి సుంకర.మధుసూదన్, ఎస్ఓ టు జీఎం ఏం.రాముడు, ఓసిపి-3 మేనేజర్ భారత్ కుమార్, ప్రాజెక్ట్ ఇంజినీర్ రాజాజీ, సీనియర్ సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్ మరియు నాయకులు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ లైన్‌ల క్రింద పంట అవశేషాలకు నిప్పు పెట్టవద్దు

### - పవర్ గ్రిడ్ ఇంజనీర్ గౌతమ్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

400కేవి విద్యుత్ లైన్‌ల క్రింద మంటలు పెడితే పెను ప్రమాదం సంభవిస్తుందని, హై టెన్షన్ విద్యుత్ లైన్ల క్రింద ఉన్న పంట పొలాలలో పంట అవశేషాలకు నిప్పు పెట్టవద్దని పవర్ గ్రిడ్ చీఫ్ ఇంజనీర్ గౌతమ్ బుధవారం తెలిపారు.పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పరిధిలోని 400 కేవి విద్యుత్ లైన్ ల క్రింద పంట అవశేషాలను తగలబెట్టవద్దని, పంట అవశేషాలు కాల్చే సమయంలో మంటలు చెలరేగి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని అన్నారు.పెద్దపల్లి జిల్లాలోని రామగుండం, రామగిరి, శ్రీరాంపూర్, సుల్తానాబాద్, పెద్దపల్లి, ఓదెల, పాలకుర్తి, ముత్తారం, మంథని, కమాన్ పూర్, ఎలిగేడు మండలాల్లో చాలా గ్రామాలలో 400 కేవీ విద్యుత్ లైన్ల క్రింద పంట సాగు ఎక్కువగా ఉందని తెలిపారు. పంట అవశేషాలను విద్యుత్ లైన్ ల క్రింద తగలబెట్టడం వల్ల విద్యుత్ సరఫరా అంతరాయంతో పాటు జంతువులు, మానవులకు హాని జరిగే అవకాశం ఉందని, రైతులు ఈ విషయాన్ని గమనించి పంట అవశేషాలను విద్యుత్ లైన్‌ల క్రింద తగలబెట్టడం మానుకోవాలని గౌతమ్ పేర్కొన్నారు.

## జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన నల్లవెల్లి ఆనంది

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రంకు చెందిన నల్లవెల్లి ఆనంది 400 మీటర్ల పరుగు పందెంలో బంగారు పతకం సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక య్యారు. బుధవారం రోజున హనుమకొండలోని జేఎన్ఎం స్టేడియంలో జరిగిన 68వ రాష్ట్రస్థాయి 16 సంవత్సరాల విభాగంలోని 400 మీటర్స్ లో బంగారు పతకం సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన నల్లవెల్లి ఆనంది ఆదిలాబాద్ జిల్లా స్పోర్ట్స్ స్కూల్లో పదో తరగతి చదువుతున్న నల్లబెల్లి ఆనంది ఈ నెలలో లక్నోలో జరిగే ఛాంపియన్షిప్ పోటీల్లో పాల్గొన నుంది. ఈ సందర్భంగా కోచ్ రమేష్ ఆమెను అభినందించారు.

## జాతరలో గాయత్రి ఎన్.ఎస్. ఎస్ విద్యార్థుల సేవలు

**సూర్య-పెద్దపల్లి రూరల్**




గాయత్రి డిగ్రీ & పి.జి. కళాశాలకు చెందిన ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు దేవునిపల్లి లక్ష్మి నరసింహ స్వామి జాతరలో సేవలు అందించారు. పోలీసు శాఖ వారికి సహాయకరం గా ఉంటూ భక్తులను అప్రమత్తం చేయడం, క్యూలైన్లు నిర్వహించడం, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, రక్షణ చర్యలతోపాటు పలు రకాల సేవలు అందించారు.స్వామిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులు కూడా విద్యార్థుల సేవలు అభినందించారు, బసంత్ నగర్ ఎస్.ఐ. ఆర్.స్వామి మరియు కళాశాల అధినేత అల్లంకి శ్రీనివాస్ ,ప్రిన్సిపాల్ జె.రవిందర్ ,ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.ఏ.సమద్, అధ్యాపకబృందం రాజు మరియు ఆమని విద్యార్థుల సేవలు అభినందించారు.

## ఎక్లాస్ పూర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్ బాబు కు పాలాభిషేకం

**సూర్య మంథని రూరల్**



మంథని మండలంలోని ఎకాస్ పూర్ గ్రామంలో గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులకు మద్దతు ధరతో పాటు, సన్న రకం వడ్లకు ప్రభుత్వం బోనస్ ఇవ్వడంతో అన్నదాతలు సంతోషం వ్యక్తం చేస్తూ బుధవారం మంత్రి శ్రీధర్ బాబు ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డు శ్రీనివాస్,ఐ ఎన్ టి యు సి జాతీయ కార్య దర్శి పేరావేనా లింగయ్య, యాదవ్ ఎస్ సి సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం, మాజీ ఎంపీటీసీ పెండ్లి ప్రభాకర్ రెడ్డి,మాజీ సర్పంచ్ చెన్నావేనా సదానందం,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు అర్థం సదానందం, ఎస్ సి సెల్ మండల ఉపాధ్యక్షులు ఆర్ల నారాయణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాధారపు నితీష్, కిసాన్ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు నాంపల్లి సతీష్, మాజీ వార్డ్ సభ్యులు నల్ల రాజశేఖర్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా సెక్రటరీ ఆర్ల వికిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మంథని శ్రీనివాస్,దండిగా సురేష్ ,నాంపల్లి శ్యామ్, యూత్ కాంగ్రెస్ నాయకులు బూడిద రమేష్ ,జంజర్ల రాకేష్ ,ఆర్ల భాస్కర్,శ్రావణ్, శ్రీను పాల్గొన్నారు.

# పెండింగ్ స్కాలర్షిప్‌లు చెల్లించాలని నిరసన

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి జిల్లా కేంద్రంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా సమితి ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజురీయింబర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలని అయ్యప్ప టెంపుల్ తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కళ్ళకు గంతలు కట్టుకుని తెలుగు తల్లి విగ్రహం దగ్గర నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాలసాని లెనిన్, ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతంలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ బకాయిలు విడుదల చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే విద్యార్థులు చదువుకునేదెట్లని, రాష్ట్ర సర్కార్ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతూ విద్యార్థుల పట్ల వివక్షతను చూపుతుం దని వారు మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రావటానికి విద్యార్థుల పోరాటం వారి తల్లిదండ్రుల సహకారం ఉందన్న విషయం సిఎం రేవంత్ రెడ్డి గుర్తు పెట్టుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజురీయింబర్స్మెంట్ నిధులు రూ. 8 వేల కోట్ల రూపాయలు విడుదల చేయకపోవడంతో, రాష్ట్ర వ్యాప్తంగా 14 లక్షల మంది విద్యార్థులు అనేక ఆర్థికపరమైన అవస్థలు ఎదుర్కొంటున్నారని, ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇతర వృత్తివిద్య కోర్సులు పూర్తిచేసిన విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలలో డబ్బులు కట్టి టి.సి ఇతర ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకోలేక ఉన్నత చదువులను మధ్యలోనే మానేయాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నదని, దీనితో విద్యార్థులు తీవ్ర మానసిక ఆవేదన చెందుతున్నారని వారు అన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఫీజు బకాయిలు విడుదల చేయటంలో నిర్లక్ష్యం వహిస్తుందని మాట్లాడి కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఫీజు బకాయిలు ఒకే సారి విడుదల చేస్తామని చెప్పిన ఆనాటి పిసిసి అధ్యక్షుడు, నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి 11 నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిల విడుదల చేయటంలో నిర్లక్ష్యం చేయటం సిగ్గుచేటని, పాలకులు మారిన విద్యార్థుల జీవితాలు మారటం లేదని, ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ బకాయిల విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేయడం సరికాదని, విద్యాశాఖ కూడా తన వద్దే పెట్టుకున్న విద్యాశాఖకి నిధులు కేటాయించి విద్యార్థులకు ఖర్చు చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తూ విద్యార్థుల పట్ల వివక్ష చూపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పెండింగ్ ఫీజులను విడుదల చేయకుండా పేద విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమను కనబరుస్తుందని, సర్కారు ఫీజులు చెల్లింపులు చేయకపోతే విద్యార్థుల చదువులు కొనసాగేదెలా అని ప్రభుత్వాన్ని వారు ప్రశ్నించారు. విద్యార్థుల పట్ల వివక్ష చూపిన ప్రభుత్వాలు మనుగడ సాధించలేవని అన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలను మొత్తం విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్శకొండ సాయి ఆజాద్, గొడిసెల ప్రణీత్, రాకేష్, నగేష్, అవినాష్,నాగరాజు, నవీన్ రాజు,సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## సులబ్, నర్సరీ, కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో పని చేస్తున్న సులబ్, నర్సరీ, కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు డి.బ్రహ్మానందం, ప్రధాన కార్యద ర్శి ఆకుల వెంకన్న బుధవారం డైరెక్టర్ (పా) జి. వెంకటేశ్వర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు.సులబ్ కార్మికులు గత 20 సంవత్సరాలుగా కాంప్లెక్స్ లను శుభ్రం చేస్తూ ఎలాంటి హక్కులు సౌకర్యాలు లేకుండా దుర్భరమైన జీవితం అనుభవిస్తున్నారని, కనుక ఈ కార్మికులకు సింగరేణి యాజమా న్యం ఈ.ఎస్.ఐ–ఈ.పీ.ఎఫ్, లేదా సీ.ఎం. పి.ఎఫ్ సౌకర్యాన్ని, అలాగే సింగరేణిలో అన్ని డిపార్ట్మెంట్ కాంట్రాక్టు కార్మికులకు చెల్లించినట్లు 8.33 శాతం బోనస్ చెల్లించాలి, అదేవిధంగా నర్సరీ కార్మికులు సింగరేణికి సంస్థ కు పర్యావరణం విషయంలో రాష్ట్రంలోనే నెంబర్ వన్ సంస్థగా పేరు సాధించిపెట్టి న కార్మికులకు జీఓ ప్రకారం కనీస వేతనాలు సీ.ఎం.పి.ఎఫ్, బోనస్, వైద్య, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు.

## విద్యుత్ చౌర్యానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

**- ఎన్ పి డి సి ఎల్ మంథని డిఈ వి. ప్రభాకర్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

విద్యుత్ చౌర్యానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎన్ పి డి సి ఎల్ మంథని డి ఈ వి ప్రభాకర్ అన్నారు. బుధవారం కమాన్ పూర్ మండలంలోని గుండారం తో పాటు కమాన్ పూర్ రాజాపూర్ గ్రామాల్లో ప్రతి ఇంటి ఇంటికి తిరుగుతూ విద్యుత్ మీటర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విద్యుత్ పొదుపుగా వాడుకోవాలని కోరారు. విద్యుత్ బిల్లులు డిజిటల్ ద్వారా పేమెంట్లు చేయాలని అన్నారు. బిల్లులో పెండింగ్ లేకుండా వెంట వెంట చెల్లించాలని సంస్థకు చేయూతనివ్వాలని కోరారు. అలాగే సుమారు 3000 విద్యుత్ మీటర్లను పరిశీలించడం జరిగింది. విద్యుత్ చౌర్యం కేసులు నమోదైనట్లు డి ఈ ప్రభాకర్ తెలిపారు.ఆయన వెంట పెద్దపల్లి డిఇ రవి, మంథని ఏడి కనకయ్య, గోదావరిఖని ఏడి శ్రీనివాస్, రామగుండం ఏడి రమేష్, డిపి ఏడి చంద్రవర్ధన్, డిపిఏడి విజయకుమార్, సబ్డివిషన్ ఏ ఈ అశోక్, సబ్ ఇంజనీర్ శ్రవణ్ సీనియర్ ఎల్ ఐ అశోక్ ఎల్ ఐ కృష్ణ, ఓ సత్యనారాయణ రావు, లైన్ మెన్లు ఓదెలు నాగరాజు శ్రీధర్ ఏ ఎల్ ఎం లు కుమార్, శ్రీనివాస్, గోన్సుల చంద్రమౌళి, ధరమ్ సింగ్, ఆపరేటర్ పెరటి రఘుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భక్త జనసందోహం

**- గుట్టపై పోటెత్తిన జనం**

**సూర్య-పెద్దపల్లి రూరల్**



గుట్టపైన స్వయంభూ వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దర్శనం కోసం భక్తులు పోటెత్తారు. గుట్టపై జన సంద్రంగా మారింది. అర్చకులు లక్ష్మీ నరసింహ స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు గుట్ట పైకి ఎక్కి స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## భారీ యంత్రాలు పూర్తి పని గంటలు పని చేయాలి

**- డైరెక్టర్ ఇ.పిఎం, ఆపరేషన్స్ డి. సత్యనారాయణ రావు**

**సూర్య సెంటినరీ కాలనీ**



ఆర్జీ–2 ఏరియా లో ఓసిపి–3 క్వారీ ఏరియాను డైరెక్టర్ ఇ&ఎం, ఆపరేషన్స్ డి.సత్యనారాయణ రావు బుధవారం సందర్శించారు.ఓసిపి–3 ఉత్పత్తికి తీసుకోవలసిన చర్యలపైన ఓసిపి–3 వ్యూ పాయింట్ ద్వారా పని స్థలలను పరిశీలించారు. బొగ్గు అవసరాల దృష్ట్యా రవాణాకు ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా చూడాలని, లక్ష్యాలను సాధించడానికి తీసుకోవలసిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. షావల్, డ్రిల్ వంటి భారీ యంత్రాలకు కేటాయించిన రోజు వారి లక్ష్యాలు సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని, పూర్తి పని గంటలు వినియోగించే విధంగా చూడాలని, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ రక్షణతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించడానికి తీసుకోవలసిన చర్యలపైన అధికారులకు తగు సూచనలు చేశారు. డైరెక్టర్ వెంట ఆర్జీ–2 ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య గారు, ప్రాజెక్ట్ అధికారి సంకర. మధుసూదన్, ఎస్ఓ టు జీఎం ఏ.రాముడు, వకీల్ పల్లి ప్రాజెక్టు అధికారి ఏ.నెహ్రూ, ఏరియా ఇంజినీర్ నరసింహారావ్, ప్రాజెక్టు ఇంజినీర్ రాజాజీ, డీజీఎం ఏరియా వర్క్ షాప్ ఎర్రన్న, మేనేజర్ ఓసిపి–3 భారత్ కుమార్, సర్వే అధికారి నర్సింగ రావు, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్ ఇతర ఇ.ఎం అధికారులు తదితరులు ఉన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం కోర్కల్ గ్రామానికి చెందిన ఎలుకపల్లి రాజయ్య తన ట్రాక్టర్‌లో అనుమతి లేకుండా డ్రైవర్ ఎలుకపల్లి సాయి గణేష్ ఇసుకను తరలిస్తుండగా అటువైపు వెళ్లిన పోలీస్ కు రెడ్డి పల్లి గ్రామం వద్ద తారస పడగా పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి పై ఇద్దరి పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తోట తిరుపతి బుధవారం తెలిపారు.

## ఉద్యోగుల ప్రథమ కర్తవ్యం రక్షణ

**- రక్షణాధికారి శ్రీనివాస్ రావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఉద్యోగుల ప్రథమ కర్తవ్యం రక్షణనని ఓసీపీ–1 రక్షణాధికారి పి.శ్రీనివాస్ రావు అన్నారు. ఓసీపీ–1 బేస్ వర్కు షాప్‌లో బుధవారం రక్షణ పై అవగాహన సదస్సు నిర్వహించడం జరి గింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జరిగిన ప్రమాదాలు గురించి క్లుప్తంగా వివరించారు. రక్షణతో కూడిన పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో యాక్టింగ్ హెచ్.ఓ.డీ ఎమ్.ఏ. అజీజ్, జె ఈ రఘు, ఐ.ఎన్.టీ.యూ.సి నాయకులు కాంతాల కిషన్ రెడ్డి గారు, జక్కుల దామో దర్ రావు, ఏఐటీయూసీ నాయకులు నక్క రమేష్,అనుమట్ల శ్రీనివాస్, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్స్ ప్రభాకర్ రెడ్డి,ఆర్.రాజేందర్, ఇతర అధికారులు, సూపర్వైజర్లు, కార్మికులు, కార్మిక నాయకులు పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయ కమిటీ చైర్మన్ గా శంకర్?

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని హనుమాన్ దేవాలయ కమిటీ చైర్మన్‌గా పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు కొలిపాక శంకర్ నియమితులైనట్లు తెలిసింది. ఆలయ కమిటీ డైరెక్టర్లుగా బల్లు పున్నం చందర్, ప్రతాప నాగరాజు, భూసారపు శంకర్, గాలిబు రాజేందర్, ఎర్ర మధులత, అర్చకుడు అవధానుల భాస్కర్ శర్మలను నియమించనున్నట్లు తెలిసింది.

## బ్యాంకులకు నిరంతరం సెక్యూరిటీ

**- ఏసిపి శ్రీనివాస్ జీ**

**సూర్య, హుజురాబాద్**



ప్రజల ఆర్థిక అవసరాలకు అవసరమయ్యే ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులకు సెక్యూరిటీ నిరంతరం కట్టుదిట్టంగా ఉండాలని హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జీ అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణం, పరిసర ప్రాంతాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులను హుజురాబాద్ టౌన్ సిఐ తిరుమల్ గౌడ్ తో కలిసి ఆయన సందర్శించి సెక్యూరిటీ, సిసి కెమెరాలను, ఇతర ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన బ్యాంకు ఉన్నతాధికారులతో మాట్లాడుతూ బ్యాంకు రక్షణ కోసం వారు తీసుకుంటున్న చర్యలు, సీసీ కెమెరాల వివరాలు, వాటి పనితీరు ప్రత్యక్షంగా చూసి అడిగి తెలుసుకున్నారు. బ్యాంకు చుట్టుపక్కల ప్రాంతాలను సందర్శించి బ్యాంకు వారితో మాట్లాడి సెక్యూరిటీ సిస్టంలో, సీసీ కెమెరాల విషయంలో ఎలాంటి లోపాలు లేకుండా నిరంతరం ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. ఏదైనా అనుమానాస్పదంగా గాని, కొత్త వ్యక్తులు అనుమానస్పదంగా కనబడితే వెంటనే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని కోరారు. బ్యాంకుల భద్రత గురించి పలు సూచనలు ఇచ్చారు.

## 55 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో శిశు మందిర్ విద్యార్థులకు బహుమతులు

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ జిల్లా 55వ గ్రంథాలయ వారోత్సవాలు విజయవంతంగా జరిగాయి. పలు అంశాలపై విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. స్థానిక కరీంనగర్ లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు పాల్గొని విజేతలుగా నిలిచారు. పున్నం కౌశిక ఎనిమిదవ తరగతి రంగోలి పోటీలో మొదటి బహుమతిని సాధించగా ,యాంసాని శ్రీవల్లి ఆరవ తరగతి డ్రాయింగ్ కాంపిటీషన్ ద్వితీయ బహుమతి, ముక్కిడి సిరి 8వ తరగతి మెహందీ కాంపిటీషన్ ద్వితీయ బహుమతి, బొల్లం వర్షిని పదవ తరగతి సాంగ్స్ కాంపిటీషన్ తృతీయ బహుమతి, గుండేటి హారిక పదవ తరగతి మెహందీ కాంపిటీషన్ తృతీయ బహుమతి ని సాధించారు.వీరు ఈ విధంగా అనేక పోటీలలో పాల్గొని బహుమతులు సాధించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ పాఠశాల అధ్యక్షులు బల్మూరి కరుణాకర్ రావు, కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, సమితి అధ్యక్షులు డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, సమితి కార్యదర్శి ఎలగందుల సత్యనారాయణ, సహ కార్యదర్శి కొండ గంగాధర్, రాపర్తి శ్రీనివాస్, తాటి రాజేశ్వరరావు, అభినందనలు తెలిపారని పాఠశాల ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి తెలిపారు.

## విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం

**- ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్**

**సూర్య కరీంనగర్ టౌన్**



పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని కళ్ళకు గంతలు కట్టుకొని కరీంనగర్ జిల్లా కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్ మాట్లాడుతూ..నెల రోజుల్లో బకాయిలు విడుదల చేస్తామని హామీ ఇచ్చిన ఇప్పటికీ కాలేదు యాజమాన్యాలు ఇప్పటికే బంద్ ప్రకటించిన నేపథ్యంలో ప్రభుత్వం కూడా చూసి చూడన ట్లుగా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ ఉంది దీని వల్ల పేద డిగ్రీ విద్యార్థుల చదువుల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది అటు చదువులు కొనసాగించలేక ప్రభుత్వం యాజమాన్యాల మధ్య విద్యార్థుల భవిష్యత్ పై ప్రభావం పడుతుంది గత ప్రభుత్వం చేసిన తప్పులను రేవంత్ ప్రభుత్వం చేస్తుంది అని అన్నారు ఎమ్మెల్యేలకు ఎంపీలకు ఎమ్మెల్సీలకు పాలన అధికారులకు ఏ విధంగా అయితే వేతనా బత్యాలు చెల్లిస్తున్నారు మరి విద్యార్థులకు చెల్లించడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్, బకాయిలను తక్షణమే విడుదల చేయుటకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రమేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు కసిరెడ్డి సందీప్ రెడ్డి మచ్చ అభిలాష్ శ్రీనివాస్ నరేష్ సురేష్ రవి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 25 న హైద్రాబాద్ లో జరిగే బీసీల సమర భేరి విజయవంతం చేయండి

## - బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్



**సూర్య కరీంనగర్ టౌన్**

బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ అధ్యక్షతన ప్రెస్ క్లబ్లో జరిగిన పత్రికా సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం వెంకటేష్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందగోపాల్, రక్షక దళం చైర్మన్ ఉదయ్, సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిగుర్ల శ్రీనివాస్ ఈ నెల 25 న జరిగే బీసీల సమర భేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కరీంనగర్ ప్రెస్ భవన్లో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నీలం వెంకటేష్ మాట్లాడుతూ బీసీ లలో అత్యంత వెనుకడిన కులాలు ఎన్నో ఉన్నాయి అన్నారు. ఈ ప్రజాస్వామ్య దేశంలో 2650 పైచిలుకు బీసీ కులాలు ఉంటే ఇప్పటి వరకు కూడా పార్లమెంట్,అసెంబ్లీ మెట్లెక్కనీ కులాలు దాదాపుగా 2400 పైచిలుకు కులాలు ఉన్నాయిఅన్నారు.దేశంలో 56%పైగా ఉన్నటువంటి బీసీలకు పార్లమెంట్లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి చట్ట సభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించినప్పుడే ఈ వెనుక బడిన కులాలు పార్లమెంట్, అసెంబ్లీ లో అడుగు పెట్టే అవకాశం ఉందన్నారు.కేంద్రంలో బీసీల ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, కుల గణనలో జన గణన చేపట్టాలని, బీసీలకు క్రిమిలేయర్ విధానాన్ని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈనెల 25 వ తేదీన జరిగే బీసీల సమర భేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చిగుర్ల శ్రీనివాస్,బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఎడ్ల ఉమామహేశ్వర్ను ఈ సందర్భంగా సంఘం నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సందబోయిన ప్రసాద్, పయ్యావుల మహేష్, బెల్లం నరేందర్, గాలి రమేష్ యాదవ్, యువజన సంఘం ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు నల్లగోని శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్, సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలు గుంటి స్వరూప, మహిళ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవరు లత, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గున్నాల కన్నాంబ, నగర వర్కింగ్ ప్రెసిడెంట్ మహాదేవుని భార్గవి, మహిళ నగర అధ్యక్షురాలు సంద్ర సరిత, మహిళా నాయకురాలు లతా పటేల్, జె సత్య, జి సునీత, సరిత, బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పారమిత పాఠశాల విధ్యార్థుల క్షేత్ర పర్యటన





**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

స్థానిక నగరంలోని పారమిత ఉన్నత పాఠశాల విధ్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా బుధవారం వరంగల్ జిల్లాలోని జంతు ప్రదర్శనశాల, భద్రకాళి టెంపుల్, వరంగల్ ఫోర్ట్ను విద్యార్థిని విద్యార్థులు సందర్శించారని పాఠశాల ప్రధానోపాద్యాయులు ప్రశాంత్ తెలిపారు. క్షేత్ర పర్యటనలో భాగంగా 4వ తరగతి విద్యార్థులు వరంగల్ జిల్లాలోని జంతుప్రదర్శనశాలలో రకరకాల జంతువులను ప్రత్యక్షంగా చూసి జంతువుల యొక్క ఆహారపు అలవాట్లు, వాటిని ప్రత్యక్షంగా చూసి విశేషాలను తెలుసుకుని ఎంతో మురిసిపోయారు. భద్రకాళి టెంపుల్లో అమ్మవారిని దర్శించుకుని అమ్మ వారి మహిమల గురించి తెలుసుకున్నారు.కాకతీయుల కాలంలో నిర్మించిన వరంగల్ ఫోర్ట్ ను సందర్శించి అక్కడి కళాతోరణం విగ్రహాల గొప్పతనం, శిల్పుల నేర్పరితనం, కాకతీయుల పాలన యొక్క గొప్పతనాన్ని ఆ ప్రాంతంలోని గైడ్లను మరియు వేద పండితులను ఇంటర్వ్యూ విధానంలో అడిగి తెలుసుకున్నారు.ఈ సంధర్భంగా పారమిత పాఠశాలల చైర్మన్ డా. ఇనుగంటి ప్రసాదరావు మాట్లాడుతూ రోజు రోజుకు అంతరించి పోతున్న వివధ రకాల జంతువులను కేవలం పుస్తకాలు మరియు అంతర్జాలం వరకు మాత్రమే పరిమితమైన సమయంలో ప్రత్యక్షంగా జంతువులను చూపిస్తు వాటి గురించి తెలుసుకోవడం శిల్పుల యొక్క గొప్ప తనాన్ని కళ్ళకు కట్టే విధంగా చూపిస్తూ కళల యొక్క గొప్ప తనాన్ని వివరించడం, మన సంస్కృతి సంప్రదాయాలను భవిష్యత్ తరాల వారికి అందించాలనే సత్సంకల్పంతో ఈ విజ్ఞాన విహార యాత్ర నిర్వహించామని అలాగే ఈ యాత్ర విద్యార్థులకు మానసికోల్లాసానికి ఎంతగానో ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు.ఇట్టి క్షేత్ర పర్యటనకు సహకరించిన తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పాంశాల డైరెక్టర్స్ అనుకర్ రావు, వినోదరావు, ప్రధానోపాద్యాయులు ప్రశాంత్, సమన్వయ కర్త శ్వేత ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# Ph.D నోటిఫికేషన్ విడుదల చేయాలి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



శాతవాహన యూనివర్సిటీలో పిహెచ్డి నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ ఆధ్వర్యంలో యూనివర్సిటీ ఉపకులాపతి ప్రొఫెసర్.ఉమేష్ కుమార్కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ జెల్లపల్లి అంజన్న మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీలలో సంవత్సరమునకు రెండుసార్లు పీహెచ్డీ నోటిఫికేషన్ ద్వారా విద్యార్థులకు అడ్మిషన్ కల్పిస్తే, శాతవాహన యూనివర్సిటీ పరిధిలో గత రెండున్నర సంవత్సరాలుగా పీహెచ్డీ నోటిఫికేషన్ విడుదల కాలేదన్నారు. Ph.D నోటిఫికేషన్ రాకపోవడం వల్ల ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిసర ప్రాంత విద్యార్థులు SET,NET,JRFకు అర్హత సాధించినప్పటికీ అడ్మిషన్ వేసుకోవడానికి అవకాశం లేక ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. యూనివర్సిటీ పట్ల విద్యార్థులకు నమ్మకం పోతుందన్నారు, ఇకనైనా యూనివర్సిటీ అధికారులు స్పందించి వెంటనే పీహెచ్డీ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ కార్యకర్తలు సాగర్,ఉదయ్, శివ, మల్లేష్, శిరీష, భార్గవి, హర్ష తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కులను ప్రతి ఒక్కరూ కాపాడాలి

**సూర్య కొత్తపల్లి**

బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా వివిధ ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి బాలల హక్కులపై విద్యార్థిని విద్యార్థులకు ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ సూచనలు సలహాలు ఇచ్చారు. బాల్య మిత్రులు ఎవరైనా బాల కార్మికులుగా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వారిని గుర్తించి తక్షణమే తమ సంస్థ ఆధ్వర్యంలో పాఠశాలలో చేర్పిస్తామని పేర్కొన్నారు. బాలల హక్కుల పరిరక్షణ కోసం తాము ఎంతో గాను కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ ప్రతినిదులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడి మృతి

**సూర్య గంగాధర**



గంగాధర్ మండలం హిమ్మత్ నగర్కు చెందిన ఓవ్యక్తి గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో మృతి చెందినట్లు గంగాధరఎస్సై నరేందర్ రెడ్డి తెలిపారు. ఆయన కథనం ప్రకారం గంగాధర మండలం హిమ్మత్ నగర్కి చెందిన పొత్తూరి సుధాకర్ తండ్రి మొండయ్య వయస్సు 27 వృత్తి ట్రాక్టర్ డ్రైవర్. మంగళవారం రోజున సాయంత్రం 4 గం.లకు తమ బంధువులు పండుగ చేయగా గంగాధరకు తన సొంత మోటార్ సైకిల్పై వెళ్లి వస్తుండగా కురిక్యాల వద్ద గుర్తు తెలియని వాహనము ఢీకొట్టినట్లు తెలిపారు.వాహనం ఢీకొన్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు.మృతుని తండ్రి మొండయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## శ్రీ చైతన్య కళాశాలలో ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన సదస్సు

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల మహాత్మానగర్లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ వారి ఆధ్వర్యంలో ఆర్ బి ఐ కౌన్సలర్ల సహకారంతో బుధవారము ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి తెలియచేశారు.ఇట్టి కార్యక్రమములో కలశాల చైర్మన్ మట్లాడుతూ విద్యార్థులు అర్థిక నేరగల్ల ఉచ్చులో చిక్కకుండా ఆర్ బి ఐ వారి సూచనలు పాటించాలని పేర్కొన్నారు. కలశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.వెంకటేశ్వర్లు మట్లాడుతూ ప్రతి విద్యార్థికి అర్థిక అక్షరస్యతపై అవగాహన కలిగి ఉండటం చాలా ముక్యం అని తెలిపారు. అలాగే సైబర్ క్రైమ్ గురించి తెలుసుకోవాలని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమములో ఎ ఒ పరువెల్ల రామారావు, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మధు ఒంటెల, ముఖ్య లైబ్రేరియన్ గుంటి రమేష్ కలశాల అధ్యాపకులు అలాగే విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్య లో పాల్గోని కార్యక్రమన్ని విజయవంతం చేసారు.

# కరీంనగర్ నడిబొడ్డన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నడిపిస్తున్న ఆర్.ఎం.పి

**- పట్టించుకోని జిల్లా వైద్యాధికారులు**

**- ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బ్రాహ్మణపల్లి యుగంధర్**

**04 సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రి దగ్గరలో ఎటువంటి అనుమతులు లేకుండా ఒక ఆర్ఎంపి వైద్యుడు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నడుపుతున్న వైద్య అధికారులు పట్టించు కోకపోవడం సిగ్గుచేటని యుగంధర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ఉన్నటువంటి ఆర్ఎంపీ, పి.ఎం.పి వైద్యుల దోపిడిని అరికట్టాలనీ గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో ఎటువంటి విద్యార్హత లేకున్నా అత్యాధునిక వైద్యం పేరిట సామాన్య మధ్య తరగతి ప్రజలను తీవ్ర దోపిడి గురి చేస్తూ ఒకవేళ రోగం నయం కాకపోతే ప్రైవేట్ ఆస్పత్రులకు 35% కమిషన్ తీసుకొని రిఫర్ చేస్తున్నారని అదేవిధంగా పక్కనే మెడికల్ షాపును నిర్వహిస్తున్న వ్యక్తి దగ్గర సైతం ప్రిస్క్రిప్షన్ పేరిట కమిషన్లు తీసుకుంటూ హల్చల్ చేస్తున్నారు.జిల్లా కేంద్రంలోని సాహితీ ఆసుపత్రిలో నకిలీ వైద్యంపై నాన్ బేలేబుల్ క్రిమినల్ కేసు నమోదు చేసి ఇటువంటి సంఘటన పునరావృతం కాకుండా వైద్య అధికారులు చొరవ తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.కరీంనగర్ నగరంలో విచ్చలవిడిగా అనుమతులు లేని ఆసుపత్రులు వెలస్తున్నాయని నకిలీ డాక్టర్లు పుట్టుకొస్తున్నారని వీటిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అరికట్టాలని, అక్రమార్కులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో కోరారు.

# మాజీ సర్పంచుల ముందస్తు అరెస్ట్

**సూర్య గంగాధర**




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేములవాడ పర్యటనలో భాగంగా మాజీ సర్పంచులను, టిఆర్ఎస్ నాయకులను బుధవారం ముందస్తు అరెస్టు చేసినట్లు తెలిపారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నుకోబడిన సర్పంచులు ప్రభుత్వ పనులు చేపట్టి ఐదు సంవత్సరాలు ప్రజలకు సేవలు అందించి అప్పులు తీసుకొచ్చి పనులను పూర్తి చేశారు. ఇప్పుడు ఆ పనులకు సంబంధించి బిల్లులు పెండింగ్లో ఉండడం వలన పరిస్థితి అగమ్య గోచరంగా ఉందని అన్నారు. సర్పంచుల పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని నిరసన వ్యక్తం చేశారు. సర్పంచులు అనేది ప్రజాస్వామ్యబద్ధమైన పదవి అది ఏ పార్టీకి సంబంధం లేకుండా ఉండే పదవి అని అన్నారు. సర్పంచులకు పార్టీలకు అభివృద్ధికి అంటు కట్టవద్దని ఏ ప్రభుత్వం వచ్చినా ప్రజా ప్రతినిధి కావాల్సిన అభివృద్ధి జరగాలంటే ప్రభుత్వాలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మడ్లపల్లి గంగాధర్ మాజీ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నవీన్ రావు, మాజీ సర్పంచులు మహిపాల్ రావు, మేఘరాజు లక్ష్మీరాజం,అలవాల తిరుపతి, ఆదిమల్లు, సురేందర్మ, బిఆరెస్ యూత్ అధ్యక్షులు సుంకె అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఐమాక్స్ లైట్స్ ప్రారంభం

**సూర్య కొత్తపల్లి**



కొత్తపల్లి మండలం నాగుల మల్యాల గ్రామంలో ఐమాక్స్ లైట్స్ ప్రారంభం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ ఐమాక్స్ లైట్స్ ప్రారంభించారు. నాగుల మల్యాల గ్రామంలో శ్రీ లక్ష్మీ నర సింహస్వామి దర్శించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రె స్ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు నాంపల్లి లక్ష్మయ్య,జిల్లా కార్యదర్శి అమీరిశెట్టి కనుకయ్య, మండల ఉప అధ్యక్షుడు గుర్తూరి మురళి,ప్రధాన కార్యదర్శి బుర్ర శంకర్, కార్యదర్శి రవి నాయకులు శేఖర్,చందు, రాజు, గంగరాజు, అనిల్, హరీష్, అంజనీ కుమార్, గౌడ సంఘం సభ్యులు తీగల రాజు, రవి,శ్రీనివాస్,ఓల్లల మల్లయ్య-గౌడ సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు,రాజా గౌడ్, గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## పద్మశాలీల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి

**సూర్య కొత్తపల్లి**



తెలంగాణ రాష్ట్రంలో పద్మశాలీల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కొత్తపెల్లి మాజీ ఉపసర్పంచ్ ప్రముఖ సామాజిక సేవకులు పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు అను మల్ల చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో చాలీచాలని వేతనాలతో పద్మశాలీలు జీవనం వెళ్లదీ స్తున్నారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఎన్నికల హామీలలో కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చి నేడు మరిచిందని తక్షణమే ఇచ్చిన హామీలను అమలుపరచాలని కోరారు. పద్మశాలీలను ఆదుకునేం దుకు సబ్సిడీ రుణాలు మంజూరు చేసి పద్మశాలీలను వ్యాపారంగంలో ముందుకు తీసుకువెళ్లాలని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతామని హెచ్చరిం చారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నేతలు ఆయన వెంట ఉన్నారు.

# జిల్లా పోలీసు కార్యాలయం ప్రారంభం

**సూర్య రాజన్న సిరిసిల్ల**



రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసు కార్యాలయం బుధవారం ప్రారంభమైంది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటన సందర్భంగా వేములవాడ నుండి జిల్లా పోలీసు కార్యాలయాన్ని వర్చువల్ గా ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లా కేంద్రంలోని పోలీసు కార్యాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్, డిజిపి జితేందర్ రెడ్డిలు కార్యాలయాన్ని లాంచనంగా ప్రారంభించారు. అనంతరం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ను ఆయన సీట్ల కూర్చుండబెట్టారు.

**- ఎట్టకేలకు ప్రారంభమైన జిల్లా పోలీసు కార్యాలయం**

నిర్మాణం పూర్తి చేసుకొని ప్రారంభోత్సవానికి గత ఏడాదిన్నరగా ఎదురుచూస్తున్న జిల్లా పోలీసు కార్యాలయం ఎట్టికెలకు ప్రారంభమైంది. గత బి ఆర్ ఎస్ సర్కార్ హయాంలోనే అన్ని అన్ని రంగులతో అత్యంత ఆధునికంగా నిర్మించబడ్డ జిల్లా పోలీసు కార్యాలయం ప్రారంభోత్సవం పలుసార్లు వాయిదా పడింది. గత ప్రభుత్వంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ చేత ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేసినా కొన్ని అనివార్య కారణాలవల్ల అది జరగలేదు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు దీరిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా పోలీసు జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించేందుకు గతంలోనే ప్రయత్నాలు జరిగినప్పటికీ అప్పుడు ముఖ్యమంత్రి పర్యటన వాయిదా పడింది. మొత్తానికి బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ బహిరంగ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయాన్ని వర్చువల్ గా ప్రారంభించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని పోలీసు కార్యాలయం ప్రారంభోత్సవంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ రాష్ట్ర,పోలీస్ హౌజింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్ రెడ్డి ,డీజీపీ జితేందర్, ఎమ్మెల్యే కవ్వంపల్లి కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి,జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,ఎస్పీ అఖిల్ మహాజన్ ,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదుపై సమావేశం

**- పోలింగ్ కేంద్రాల సంఖ్యను పెంచేలా ప్రణాళిక సిద్ధం - డిఆర్ఓ ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ బి. వెంకటేశ్వర్లు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్ జిల్లాల ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదుపై బుధ వారం కలెక్టరేట్ లోని ఆర్డీవో కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో డిఆర్ఓ ఎలక్ట్రోల్ ఆఫీసర్ బి. వెంకటేశ్వర్లు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ ఓటరు నమోదు అధికారి (ఎలక్ట్రోల ఆఫీసర్) బి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఈసారి ఓటర్ల సంఖ్య పెరిగినందున పోలింగ్ కేంద్రాల పెంపునకు కృషి చేయటం జరుగుతుందనీ తెలిపారు. ఓటర్ల సంఖ్య పెరిగినందున పోలింగ్ కేంద్రాల సంఖ్యను పెంచేలా ప్రణాళిక సిద్ధం చేసుకుంటూ అదనంగా 100 పోలింగ్ కేంద్రాల వరకు పెంచాల్సి ఉంటుందని అన్నారు. ప్రతి గ్రామంలో ఓటర్ల సంఖ్య ఆధారంగా అదనంగా మరో పోలింగ్ బూత్ లను ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. డిసెంబర్ 30 న ఓటరు తుది ముసాయిదా జాబితా ప్రకటిస్తారు. అప్పటివరకు అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు దరఖాస్తు చేసుకోవడమే లక్ష్యంగా అధికార యంత్రాంగం పనిచేస్తుందనీ తెలిపారు. ఓటరు నమోదుపై 15 జిల్లాలు 271 మండలాల పరిధిలో గోడపత్రికలు, కరపత్రాలు ఇతర చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. దీంతో ఓటరు నమోదుకు ముందుకు వచ్చారని అన్నారు.గతంతో పోలిస్తే ఈసారి ఓటర్ శాతం పెరిగిందని తుది జాబిత వరకు ఓటర్ల సంఖ్య పెరిగే అవకాశం ఉంద న్నారు.రాబోవు ఎమ్మెల్సీ ఎన్నికలను విజయ వంతంగా నిర్వహించేందుకు పారద్శకంగా ఓటరు జాబితా ను రూపొందింస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సిరాజ్ హుస్సేన్ షేక్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్, బిజెపి పార్టీ ప్రతినిది నాంపల్లి శ్రీనివాస్, సిపిఐ పార్టీ ప్రతినిధి మిల్కూరి వాసుదేవ రెడ్డి, టిడిపి పార్టీ ప్రతినిధి కళ్యాడపు ఆగయ్య, ఎంఐఎం పార్టీ ప్రతినిధి బర్కత్ ఆలి, బీ.ఎస్.పి పార్టీ ప్రతినిధి సిరిసిల్ల రాజయ్య తదితరులు పాల్గోన్నారు.

# మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి

**- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి - ఓటరు నమోదుకు మరో అవకాశం**

**- నవంబర్ 23 నుండి డిసెంబర్ 09 వరకు ఓటు నమోదు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఎన్నికల సమయంలో నిరుద్యోగుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో పెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు.బుధవారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్ పట్టణంలో పలువురు పట్టభద్రులను కలిసి రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు తెలుపాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపిస్తే నిరుద్యోగ యువత కు అండగా ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తాననిపేర్కొన్నారు. ఉమ్మడి నాలుగు జిల్లాల వ్యాప్తంగా నిరుదోగులకు స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు ఏర్పాటు చేస్తానని అన్నారు..స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాల ద్వారా నిరుద్యోగుల్లో నైపుణ్యాలను పెంపొందించి వారు సులువుగా ప్రయివేట్, ప్రభుత్వ ఉద్యోగాలు సాధించే విధంగా అందులో శిక్షణ ఇప్పించేందుకు కృషి చేస్తానని అన్నారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ బకాయిలను విడుదలకు కృషి చేస్తానని అన్నారు.ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ డీఏలను ప్రభుత్వంతో మాట్లాడి విడుదల చేయిస్తానని వెల్లడించారు. ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం అమలుకు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్, ప్రతి ఏడాది ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చేలా కృషి చేస్తానని అన్నారు.గతంలో ఎమ్మెల్సీ పదవిని రాజకీయాల కోసమే వాడుకున్నారని అన్నారు.. ఎమెల్సీగా ఆశీర్వదిస్తే సేవకుడిగా పని చేస్తూ అందరికి అందుబాటులో ఉంటానని వెల్లడించారు.మోడల్ స్కూల్ టీచర్స్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.పోటీ పరీక్షలకు సిద్ధపడే అభ్యర్థులు గ్రంథాలయాలకు వెళ్లి అందరూ చదువుకోలేరు కాబట్టి వారి సౌకర్యార్థం ప్రత్యేక యాప్ ను రూపొందిస్తున్నామని వెల్లడించారు.. ఈ యాప్ లో దేశంలోని అన్ని పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే స్టడీ మెటీరియల్స్ అందుబాటులో ఉంటుందని తెలిపారు.



## ఆహారం కోసం కొంగల కష్టం

**సూర్య, సెంటినరీ కాలనీ**

వరి పంట కోత ముగుస్తుంది. నిన్నటి వరకు పంట మీద కొంగలు వాలి వరి విత్తనాలు తిన్నాయి. ప్రస్తుతం వరి కుప్పల మీద కొంగలు వాలి విత్తనాలు తింటున్న దృశ్యం సూర్య కెమెరాకు చిక్కిన దృశ్యం.

**- పీవీరావు, సెంటినరీ కాలనీ.**

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**సూర్య జగిత్యాల**



సారంగాపూర్ మండల కేంద్రంతో పాటు కొనపూరు, లక్మిదేవిపల్లి, రేచపల్లి, గణేష్ పల్లి గ్రామంలో ప్యాక్స్ ఐకెపి సెంటర్ల వరి ధాన్యం కొనుగోలు కేంద్రమును జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతి సెంటర్ వారిగా సెంటర్లలో ట్యాబ్ డాటా ఎంట్రీ చేస్తున్న వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతుల కొనుగోలు ప్రక్రియని ట్యాబ్ డేటా ఎంట్రీ పూర్తి స్థాయిలో నమోదు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డిఓ మధు సూదన్, డీఎస్ఓ జితేందర్ రెడ్డి ,ఎమ్మార్వో సివిల్స్ సప్లై ,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం ముందు పేరుకుపోయిన చెత్త

**సూర్య గంభీరావుపేట**




గంభీరావుపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు చెత్త పేరుకుపోయి దుర్గంధం విదజ ల్లుతోంది. కుక్కలు పందులు కోతులు స్వైర విహారం చేసి చిందరవందర చేస్తున్నాయి.ప్రధాన రహదారి కావడంతో అటు నుంచి వెళ్లే ప్రజలు ముక్కు మూసుకొని వెళుతున్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు స్పందించి అంబేద్కర్ విగ్రహం ముందు చెత్తను తొలగించి అక్కడ చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని మాల మహానాడు జిల్లా నాయకుడు బండ రమేష్ డిమాండ్ చేశారు.

## వృధాగా నీరు...ఆపేది ఎవరు

**కరీంనగర్ గోదాం గడ్డ లోని వాటర్ ట్యాంక్ దగ్గర పైప్ లీకేజీతో వృధాగా నీరు పోతుంది.దీనితో రోడ్డు మొత్తం నీటితో నిండిపోయింది.అధికారులు మరమ్మత్తులు చేసి నీటి వృధాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.**

**- రంజిత్ కుమార్... సూర్య ఫోటో గ్రాఫర్**





# సింగరేణిలో పోరాటానికి రె 'డీ' అవుతున్న ఈపీ ఆపరేటరు

## - ఓసీపీ-2లో నల్ల బ్యాడ్జీలతో నిరసన - ఈ స్ట్రక్చర్ సమావేశాల్లో బ్యాక్ డేట్ తో 'సీ' గ్రేడ్ ఇవ్వాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణిలో ఈపీ ఆపరేటర్లకు పదోన్నతుల్లో అన్యాయం జరుగుతుందని ఆగ్రహిస్తూ బుధవారం ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 ప్రాజెక్ట్ కార్యలయంలో ఈపీ 'డి' గ్రేడ్ ఆపరేటర్లు ఆగ్రహం వెలబుచ్చారు.సింగరేణి ఉత్పత్తి ఉత్పాదకత సాధించడంలో డంపర్ ఆపరేటర్లుగా రాత్రింబవళ్లు అహర్నిశలు శ్రమిస్తు , నాలుగేళ్లుగా సీ గ్రేడ్ ఇవ్వాలని కాళ్లు అరిగేలా తిరుగుతున్నప్పటికీ రామగుండం రీజియన్ డి గ్రేడ్ ఆపరేటర్లను పట్టించుకునే నాధుడే కరువయ్యారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆర్ జి త్రీ ఏరియాలోని ఓసీపీ-2 గనిలో నల్ల బ్యాడ్జీలు ధరించి ఆపరేటర్లు తమ నిరసనను వ్యక్తం చేశారు. అనంతరం డి గ్రేడ్ ఆపరేటర్లు మాట్లాడుతూ సింగరేణి చరిత్రలోనే డీ గ్రేడ్ ఆపరేటర్లకు సీ గ్రేడ్ పొందడంలో ఇంతటి జాప్యం జరిగిన సందర్భాలు లేవని వారు స్పష్టం చేశారు. ప్రస్తుతం అనగా మొన్నటి సెప్టెంబర్ నుండి మేము బి గ్రేడ్ లో ఉండాల్సిన వాళ్ళము కానీ కనీసం సీ గ్రేడు రాక తీవ్రమైన అన్యాయానికి, శ్రమ దోపిడీకి గురవుతున్నామని వారు నిట్టూర్చారు. గత నాలుగేళ్లుగా కార్మిక సంఘాల చుట్టూ, యాజమాన్యం చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్నప్పటికీ రేపు, మాపు అంటూ తిప్పించుకుంటున్నారు తప్ప మాకు న్యాయం చేయడం లేదన్నారు. సంస్థ వ్యాప్తంగా అన్ని ఏరియాలలో మాకంటే తర్వాత రిక్రూట్ అయిన వాళ్లకు నిర్దేశించిన సమయానికి సీ గ్రేడ్ ప్రమోషన్ వచ్చిందన్నారు.సింగరేణి నిర్దేశించిన టోటల్ ఉత్పత్తిలో సింహభాగం ఉత్పత్తినీ సాధిస్తున్నది రామగుండం రీజియన్ ఆపరేటర్లేనని,అలాంటి మాపైన సింగరేణి యాజమాన్యం ఎందుకు సవితి తల్లి ప్రేమను కనబరుస్తుందో అర్థం కావడం లేదన్నారు. గతంలో ఆలస్యమైన ఆపరేటర్లకు బ్యాక్ డేట్ తో సీ గ్రేడ్ ప్రమోషన్లు ఇచ్చినందున మాకు కూడా 2021 సెప్టెంబర్ మాసం నుండే సీ గ్రేడ్ ప్రమోషన్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. బ్యాక్ డేట్ తో సీ గ్రేడ్ ఇవ్వకుంటే భవిష్యత్తులో బి గ్రేడ్ కోసం మరిన్ని సంవత్సరాలు కాలయాపన జరిగి మరో మారు తీవ్రమైన నష్టానికి , అన్యాయానికి గురికావాల్సి వస్తుందని వారు స్పష్టం చేశారు. సింగరేణి యాజమాన్యం పైన, గుర్తింపు సంఘం పైన పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా రేపటి స్ట్రక్చర్ సమావేశాల్లో బ్యాక్ డేట్ తో సీ గ్రేడ్ ఇవ్వాలని మరో మారు వారు విజ్ఞప్తి చేశారు. అటుగ వచ్చిన గుర్తింపు సంఘం ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ ఎం.ఆర్.సి. రెడ్డి, ఐ ఎన్ టి యు సి ఫిట్ సెక్రటరీ మనోహర్ పాల్గొని ప్రసంగించగా, ఈ కార్యక్రమంలో ఆపరేటర్ ప్రతినిధులు బుడిగే క్రాంతి కుమార్, పూజారి కిరణ్, చంద్రమౌళి, సంజీవ్, అజీజ్, శ్రీనివాసరావు, అశోక్, రాజశేఖర్, రాజకుమార్, షా, సత్తయ్య, రమేష్,రాజులు పాల్గొన్నారు.



# విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

## - ఎక్సైజ్ ఎస్ఐ తమ్మిశెట్టి వినోద్ కుమార్

**సూర్య, హుజురాబాద్**



చదువుకునే సమయంలో విద్యార్థులు భవిష్యత్తు పైనే దృష్టి పెట్టాలని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని హుజురాబాద్ ఎక్సైజ్ ఎస్సై తమ్మిశెట్టి వినోద్ కుమార్ అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని న్యూ శాతవాహన హైస్కూల్ లో ప్రపంచ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని మత్తు పదార్థాలు-అనర్థాలు అనే అంశంపై విద్యార్థులకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి మత్తు పదార్థాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, వాటిని సేవించడం వల్ల భవిష్యత్తు అంధకారమవుతుందని అన్నారు. స్నేహితుల వల్ల, ఇతరుల వల్ల మత్తు పదార్థాలను అలవాటు చేసుకోవద్దని అన్నారు. మొదట మొహమాటంతో మొదలై తర్వాత మత్తు పదార్థాలకు బానిస అవుతారని అన్నారు. విద్యార్థులు పాఠశాల నుండి ఇంటికి వెళ్లిన తర్వాత సోషల్ మీడియా పై దృష్టి పెట్టకూడదని, దానివల్ల భవిష్యత్తు అంధకారం అవుతుందని అన్నారు. తల్లిదండ్రుల ఆలోచనలను గౌరవించి చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. పాఠశాల పూర్తయిన తర్వాత ఇంటికి వెళ్లి సెల్ ఫోన్ వాడకం చేయకూడదని, చదువు పై మనసు లగ్నం చేయాలని అన్నారు. మీ పరిసర ప్రాంతాల్లో మత్తు పదార్థాలు, గంజాయి, హెరాయిన్, కొకైన్ తదితర వాటిని వాడుతున్నట్లు మీ దృష్టికి వచ్చిన 1098 ఫోన్ చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి యూనిఫామ్ లేని పోలీసుగా ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా పిల్లలచే మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ వకుళాభరణం వెంకటేశ్వర్లు, పరాంకుశం కిరణ్ కుమార్, పోలీస్ సిబ్బంది చిరంజీవి, కార్తీక్, శృతి, ఉపాధ్యాయులు రాజేష్, షాహిన్, కుమారి, రిజ్వాన, నాజీయా, హరీష, శిరీష, అరుణ పాల్గొన్నారు.

# బేగంపేటలో సమగ్ర సర్వేను పరిశీలించిన సీపిఓ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం బేగంపేట గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న సమగ్ర సర్వేను బుధవారం పెద్దపల్లి చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ (సీపీఓ) రవీందర్ తనిఖీ చేసారు. ఎన్యు మరేటర్స్ కు తగు సూచనలు జారీ చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బద్రి. శైలజా రాణి, సూపర్ వైజర్ పరకాల. శారద, పంచాయతీ కార్యదర్శి పెంచాల.రత్నాకర్, ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవాన్ని బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు గంగిశెట్టి జగదీశ్వర్ రిటైర్డ్ ఉపాధ్యాయులు ఇల్లందకుంట విద్యార్థులకు బ్లూ, రెడ్ పెన్స్ లను 200 మందికి అందజేశారు. అనంతరం గంగిశెట్టి జగదీశ్వర్ మాట్లాడుతూ మన పాఠశాలలో మధ్యాహ్న భోజన పల్లెములు, పరీక్ష ప్యాడ్లు, డిక్షనరీలు, గణిత ప్రతిభ పోటీలు, సైన్స్ ప్రతిభ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయడం జరిగిందని అలాగే ఈరోజు కూడా ఇల్లందకుంట పాఠశాలలో ప్రతి విద్యార్థికి రెండు పెన్స్ చొప్పున ఇవ్వడం జరిగిందని, విద్యార్థులు చక్కగా చదువుకోవాలని ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థులు 10 జిపిఏ సాధించినట్లయితే నగదు బహుమతి ఇస్తానని అన్నారు. ప్రధానోపాధ్యాయులు జయప్రకాష్ మాట్లాడుతూ గంగిశెట్టి మధురమ ట్రస్ట్ వ్యవస్థాపకులు గంగిశెట్టి జగదీశ్వర్ మన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లందకుంటకు వచ్చేసి పెన్నులను అంతరా జతీయ బాలల హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బహుకరించడం చాలా సంతోషకరంగా ఉందని, మా విద్యార్థులకు 10 జీపీఏ వచ్చినట్లయితే నగదు బహుమతి ఇవ్వనున్నట్లు తెలిపారని అలాగే డిసెంబర్ నెలలో గణిత ప్రతిభ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలియపరచారని గంగిశెట్టి జగదీశ్వర్ ని అభినందించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ఉపాధ్యాయులు సిహెచ్. వేణు, కే.సత్యం, ఎం. సమిరెడ్డి, జి. అన్నపూర్ణ, కే.శంకర్, ఏ. సురేష్, డి. ఉమాదేవి,లక్ష్మణాచారి విద్యార్థులు పాల్గొన్నారు.

# బ్యాంక్ అధికారులకు సూచనలు చేసిన ఏసిపి

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలోని చల్లూరు, వీణవంకలలోని యూనియన్ బ్యాంక్, వీణవంక మండల కేంద్రంలోని సహకార బ్యాంక్ అధికారులకు బుధవారం హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జీ, జమ్మికుంట రూరల్ సీఐ కోరే సురేష్, ఎస్ఐ తోట తిరుపతి లు రాయపర్తిలో జరిగిన బ్యాంక్ దోపిడీ గురించి వివరించి, ఆయా బ్యాంక్ అధికారులతో ఇక్కడ తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలు చేశారు. అంతే కాకుండా బ్యాంక్ లాకర్లను, సీసీ కెమెరాల పని తీరును, సెక్యూరిటీ తీసుకోవాల్సిన జాగ్రత్తలను పరిశీలించి జాగ్రత్తగా ఉండాలని, ఎలాంటి అనుమానాలు కలిగిన వెంటనే దగ్గర్లోని పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇచ్చి నష్టం జరగకుండా జాగ్రత్త పడాలని వివరించారు.

# వరి కొయ్యకాల్లను తగలబెట్టడంతో కలిగే నష్టాలపై రైతులకు అవగాహన

**సూర్య మంథని రూరల్**




మంథని మండలంలోని పుట్టపాక, వెంకటాపూర్, మల్లాపూర్ గ్రామాలలో వ్యవసాయ సహాయ సంచాలకులు ఏ. అంజనీ బుధవారం వరి కోత కోసిన పంట పొలాలను సందర్శించి వరి కొయ్యలను కాల్చడం ద్వారా జరిగే నష్టాలను రైతులకు వివరించారు. వరి కోతల తర్వాత వరి పంట అవశేషాలకు గా నిప్పు పెట్టడం ద్వారా పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందనీ,వరి కొయ్యలను కాలబెట్టడం ద్వారా విపరీతమైన వేడి ద్వారా భూసారం తగ్గడమే కాకుండా నత్రజని భాస్వరం వంటి పోషకాలు తగ్గడం ద్వారా దిగుబడి తగ్గుతుందన్నారు. ఆయా గ్రామాలలోని వరి కొనుగోలు కేంద్రాలను అధికారులు సందర్శించి మరి కొయ్యలను కాల్చవద్దని, కాల్చడం ద్వారా రైతులకు వచ్చి నష్టాలను వ్యవసాయ అధికారులు వివరించారు. కొయ్యకాళ్ళను కాల్చడం ద్వారా సేంద్రీయ కర్బన తగ్గుతుందని, అదే విధంగా ఖనిజ లవణాల శాతం కూడా తగ్గుతుందని తెలిపారు.వరి కొయ్యకాలను నేలలో కలియదున్నడం ద్వారా సేంద్రీయ కర్బణం పెరిగి తద్వారా భూసారం పెరిగి,దిగుబడి 5 నుండి 10 శాతం పెరిగే అవకాశం ఉందని తెలిపారు.సూక్ష్మదాతూ మూలకాలైన జింక్,క్యాల్షియం, మాంగనీస్ వంటి మూలకాలు పంటకు అందుబాటులో ఉండి దిగుబడి పెంచడంలో సహాయపడతాయని, కొయ్యకాలను కాల్చడం ద్వారా వ్యవసాయం ఒక 20 ఏళ్ల వెనక్కు వెళుతుందని, పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందన్నారు. కార్యక్రమంలో ఏ ఈ ఓ సుధీర్, రైతులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు జరగాలి

## - జిల్లా వైద్యాధికారి డా. వెంకటరమణ

**సూర్య-మానకొండూర్**



మండలాలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో తప్పనిసరిగా ప్రసవాలు జరిగేలా చూడాలని జిల్లా వైద్యాధికారి డా. వెంకటరమణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మెడికల్ ఆఫీసర్‌లకు, స్టాఫ్ నర్సులను ఆదేశించారు. బుధవారం మండలంలోని వెల్ది మానకొండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా వైద్యాధికారి ఆకస్మికంగా తనిఖీ చేశారు.సిబ్బంది తప్పనిసరిగా విధులకు నిర్లక్ష్యం చేయకూడదని సమయపాలన పాటించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని రికార్డులను పరిశీలించి బిపి,షుగర్, పేషంట్ లందరికీ తప్పనిసరిగా మందుల పంపిణీ చేయాలన్నారు. విధుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డి.ఐ.ఓ సాజిదా, మానకొండూర్, వెల్ది డాక్టర్లు,డా. సౌమ్య,బీయబాని, సి. హెచ్.ఓ రాజు నాయక్ సూపర్వైజర్ పి. శ్రీనివాస్,జుబేర్ తదితరులు ఉన్నారు.

# సింగరేణిలో మహిళా ఉద్యోగులు పదోన్నతులు పొందండి

## - ఆర్జీ-2 ఎస్.ఓ.టూ జీఎం రాముడు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణిలో మహిళా ఉద్యోగులు పదోన్నతులు పొందలని -2 ఎస్.ఓ.టూ జీఎం ఎం.రాముడు అన్నారు.ఆర్జీ2 ఏరియాలోని ఏరియా స్టోర్స్, ఏరియా వర్క్ షాప్ లలోని వివిధ విభాగాలలో పనిచేస్తున్న మహిళ బదిలీ వర్కర్లు / జనరల్ మజ్దూర్ లకు సర్ఫేస్ లో గల 16 డెసిగ్నేషన్ లలో ఉద్యోగాల గురించి వివరిస్తూ కమిటీ కన్వీనర్/ఎస్ ఓ టు జీఎం ఏం.రాముడు ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ కౌన్సిలింగ్ కు మొత్తం 11 మంది మహిళ బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్ ఉద్యోగులు హాజరైనారు. కమిటీ సభ్యులు 16 డెసిగ్నేషన్ ల పని విధానము గురించి క్షుణ్ణంగా వివరించారు. మహిళ బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్లు ఎంచుకున్న 16 డెసిగ్నేషన్ లలో మహిళా ఉద్యోగులకు తగిన శిక్షణ అందించి, సంబంధిత ఉద్యోగాలకు పంపించడం జరుగుతుందని, కావున మహిళ ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిటీ కన్వీనర్/ఎస్ ఓ టు జీఎం ఏం.రాముడు అన్నారు. అలాగే డెసిగ్నేషన్‌లోకి మారడం వలన పదోన్నతులు, ఆర్థిక లబ్ధి పొంద వచ్చునని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు డీజిఏం ఐఈడి మురళీకృష్ణ, డీజిఎం (పర్సనల్) & అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డీజిఎం వర్క్ షాప్ ఎర్రన్న, మెడికల్ సూపరింటెండెంట్ డా.మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్పత్తిలో మాజీ డైరెక్టర్ కలసాని సేవలు గణనీయం

**6సూర్య, సెంటినరీ కాలనీ**



బొగ్గు ఉత్పత్తిలో నైవేలి లిగ్నైట్ లిమిటెడ్ కంపెనీ డైరెక్టర్ (పి & పి) కలసాని. మోహన్ రెడ్డి సేవలు గణనీయమని అడ్రియాల ఏరి యా జీఎం కొప్పుల వేంకటేశ్వర్లు అన్నారు. పదవివిరమణ పొందిన తర్వాత మొదటి సారిగా మోహన్ రెడ్డి అడ్రియాల గనికి రాగ, ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీస్‌రు కొలిపాక నాగేశ్వర్ రావు,మేనేజర్ కోడం జనార్దన్ పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిలో కాంగ్రెస్ డిఎన్ఏ లేదు

**- కేటీఆర్,హరీష్ రావు కృష్ణార్జునులు... - బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు: జీవి రామకృష్ణారావు**

**సూర్య - మానకొండూర్**



వరంగల్ సభ విజయోత్సవ సభగా లేదని కాంగ్రెస్ పార్టీ సభ లాగా ఉందని కరీంనగర్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణ రావు అన్నారు.బుధవారం మానకొండూరు మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాళోజి నారాయణరావు, ఇందిరాగాంధీ మహనీయుల గురించి కనీసం 7 నిమిషాలు మాట్లాడలేదని, సీఎం రేవంత్ రెడ్డి 34 నిమిషాలు మాట్లాడితే అందులో 22 నిమిషాల్లో కేసీఆర్ ను తిట్టారన్నారు. అభివృద్ధి చేసింది ఏమీ లేదు కాబట్టే కేసీఆర్ తిట్టడమే పనిగా పెట్టుకున్నారన్నారు, ఉద్యమ సమయంలో కరీంనగర్ జిల్లాకు వచ్చి గన్ పెట్టిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని ,మహిళలను ఆదాని అంబానీ లెక్క చేసుడు కాదు వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చలని డిమాండ్ చేశారు. సీఎంగా కేసీఆర్ ఉన్నప్పుడు మద్యం బాగా అమ్ముతున్నారని కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు కదా, రేపటి నుండి లిక్కర్,బెల్టు షాపులను బంజేలని సవాల్ విసిరారు, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నుండి రియల్ ఎస్టేట్ మొత్తం పడిపోయి రెవెన్యూ దెబ్బతిందన్నారు. కేసీఆర్ కుటుంబ సభ్యులు కృష్ణార్జునులని రేవంత్ రెడ్డి సోదరులు బిల్లా రంగాలు అని ఎద్దేవ చేశారు, కేటీఆర్,హరీష్ రావు అన్ని కోల్పోయిన కుటుంబాలకు భరోసాను కల్పిస్తున్నారని,కెసిఆర్ పై మాట్లాడిన మాటలకు బేశరతుగా వెనక్కి తీసుకొని కేసిఆర్ కు తెలంగాణ ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో కేసీఆర్ పేరు లేకుండా చేస్తాననడం, రేవంత్ రెడ్డి అవివేకాన్ని చూపుతుందన్నారు.తెలంగాణ అంటేనే కెసిఆర్, కేసీఆర్ అంటేనే తెలంగాణ అని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, శాతరాజు యాదగిరి,పిట్టల మధు,నెల్లి మురళి, పిండి సందీప్,శంకర్ ముదిరాజ్,ఎరుకల శ్రీనివాస్,పురం అనిల్,కొట్టె రఘు తదితరులు, పాల్గొన్నారు.



## మొదట భద్రత...రెండోది ఉత్పత్తి సాధన

**- డైరెక్టర్ (పి%ఊ%పి, పా) జి.వెంకటేశ్వర రెడ్డి**

**సూర్య, సెంటినరీ కాలనీ**

నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను భద్రతతో సాధించాలని సింగరేణి సంస్థ డైరెక్టర్ ప్రాజెక్ట్ %ఊ% ప్లానింగ్, పా జి.వెంకటేశ్వర రెడ్డి అన్నారు. అడ్రియాల లాంగ్ వాల్ గనిని బుధవారం అయన సందర్శించారు. ముందుగా అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటే శ్వర్లు, ప్రాజెక్ట్ అధికారి కొలిపాక నాగేశ్వరరావు లతో పాటు, సంబధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. లాంగ్ వాల్, బోల్టర్ మైనింగ్ పనితీరుపై చర్చించారు. అనంతరం గని లోపలికి నైవేలి లిగ్నైట్ లిమిటెడ్ కంపెనీ డైరెక్టర్ (పి%ఊ%పి) కలసాని. మోహన్ రెడ్డి తో కలసి వెళ్లారు. వన్ సీమ్ 4 వ ప్యానల్ డెవలప్మెంట్ పనులను పరిశీలించారు. లాంగ్ వాల్ ప్యానల్ పనులను పరిశీలించి భద్రత పరంగా తీసుకోవాల్సిన చర్యలపై పలు సలహాలు,సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుక్షణం, భద్రతతో విధులు నిర్వహించాలని, నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించుకోవాలని అందుకు కావలసిన ప్రణాళికలను, చర్యలను చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఇంజినీర్ టి.రఘురాం, మేనేజర్ కోడం.జనార్ధన్, సర్వే అధికారి నారాయణ, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఓసీపీ-3 లో డైరెక్టర్ పర్యటన

ఆర్జీ-2 డివిజన్ ఓసీపీ-3 పాజెక్ట్ ను సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ %ఊ%ప్లానింగ్, పా జి.వెంకటేశ్వర్ రెడ్డి సందర్శించారు. ఆయన ముందుగా ఓసీపీ-3 ప్రాజెక్ట్ కార్యాలయంలో ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్యతో పాటు ఏరియా ముఖ్య అధికారులతో సమావేశమై వార్షిక లక్ష్యాలను సాధించడానికి తీసుకోవలసిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం నూతనంగా కృషి భవన్ లో ఏర్పాటు చేసిన సీ.సీ కెమెరాల పని తీరును ఆయన పరిశీలించారు. యంత్రాల పని తీరును, ఉద్యోగుల యోగా క్షేమాలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, నిరంతర పర్యవేక్షణ, వెంటనే స్పందించే విధంగా సీ.సీ కెమేరాలు ఉపయోగ పడుతాయని డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ %ఊ%ప్లానింగ్,పా జి.వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. ఉత్పత్తి ఉత్పాదకతలో అధునాతన పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ లక్ష్యాలు సాధించాలని అన్నారు. ఆర్జీ-2 ఏరియా జనరల్ మేనేజర్ గా పదవి భాద్యతలు స్వీకరించిన సందర్భంగా, మొదటి సారి ఏరియాకు వచ్చిన డైరెక్టర్ ను శాలువాతో సన్మానించి పూల మొక్కను అందించారు. వీరి వెంట పాజెక్ట్ అధికారి సుంకర.మధుసూదన్, ఎస్ఓ టు జీఎం ఏం.రాముడు, ప్రాజెక్ట్ ఇంజినీర్ రాజాజీ, సర్వే అధికారి నరసింహారావు, ఏరియా సెక్యూరిటి ఆఫీసర్ షరీఫ్ మహమ్మద్ ఉన్నారు.



## విద్యుత్ చౌర్యానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవు.

**-ఎన్ పి డి సి ఎల్ మంథని డిఈ వి. ప్రభాకర్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

విద్యుత్ సౌర్యానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎన్ పి డి సి ఎల్ మంథని డిఈ వి.ప్రభాకర్ అన్నారు. బుధవారం కమాన్ పూర్ మండలంలోని గుండారం తో పాటు కమాన్ పూర్ రాజాపూర్ గ్రామాల్లో ప్రతి ఇంటి ఇంటికి తిరుగుతూ విద్యుత్ మీటర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ విద్యుత్ పొదుపుగా వాడుకోవాలని కోరారు. విద్యుత్ బిల్లులు డిజిటల్ ద్వారా పేమెంట్లు చేయాలని అన్నారు. బిల్లులో పెండింగ్ లేకుండా వెంట వెంట చెల్లించాలని సంస్థకు చేయూతనివ్వాలని కోరారు. అలాగే సుమారు 3000 విద్యుత్ మీటర్లను పరిశీలించడం జరిగింది. విద్యుత్ చౌర్యం కేసులు నమోదైనట్లు డి ఈ ప్రభాకర్ తెలిపారు.ఆయన వెంట పెద్దపల్లి డిఇ రవి, మంథని ఏడి కనకయ్య, గోదావరిఖని ఏడి శ్రీనివాస్, రామగుండం ఏడి రమేష్, డిపి ఏడి చంద్రవర్ధన్, డిపిఏడి విజయకుమార్, సబ్టేషన్ ఏ ఈ అశోక్, సబ్ ఇంజనీర్ శ్రవణ్ సీనియర్ ఎల్ ఐ అశోక్ ఎల్ ఐ కృష్ణ, ఓ సత్యనారాయణ రావు, లైన్ మెన్లు ఓదేలు నాగరాజు శ్రీధర్ ఏ ఎల్ ఎం లు కుమార్, శ్రీనివాస్, గోస్కుల చంద్రమౌళి, ధరమ్ సింగ్, ఆపరేటర్ పెరటి రఘుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లి వేడుకల్లో పాల్గొన్న మంత్రి సోదరుడు శీనుబాబు.

**సూర్య, సెంటినరీ కాలనీ**

రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోదరుడు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుదిల్ల శీను బాబు కమాన్ పూర్ మండలంలోని పలు గ్రామాల్లో పెళ్లి వేడుకల్లో పాల్గొన్నారు. కమాన్ పూర్ మండలంలోని గుండారం గ్రామంలో పిడుగు అఖిల సాయి గణేష్ కమాన్ పూర్ లోని కిష్టం పల్లిలో కడారి సత్తయ్య కుమార్తె వివాహనికి హాజరయ్యారు. అలాగే రొంపి కుంట కు చెందిన వివాహము సెంటినరీ కాలనీలో జరగగా కోల శ్రవణ్ గౌడ్ సుష్మ ల వివాహానికి హాజరయ్యారు. ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు, సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు, తాజా మాజీ సర్పంచులు ఆకుల ఓదెలు, కటకం రవీందర్, తోగరి అన్నపూర్ణ అశోక్, నాయకులు బర్ల శ్రీనివాస్, రంగు సత్యం, కుక్క రవి కొలిపాక రాజన్న, పిడుగు శంకర్, వడ్లకొండ మల్లేష్, వడ్లకొండ శంకర్, రాజు రెబల్ , ఆరేళ్ల కిరణ్ గౌడ్, పెండ్యాల రాజు తదితరులు పాల్గొన్నారు,





## 173 క్వార్టర్ లు ఖాళీ... తీసుకున్నవి 21 క్వార్టర్ లు

**-ఉద్యోగులకు క్వార్టర్ల కేటాయింపు కొరకు కౌన్సిలింగ్**

**సూర్య సెంటినరీ కాలనీ**

రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ నరేంద్ర సుధాకరరావు గారి ఆదేశాల మేరకు రామగుండం-3 %ఊ% అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సెంటినరీ కాలనీలో గల క్వార్టర్ల కేటాయింపు బుధవారం ఆర్జీ-3 సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో క్వార్టర్ల కేటాయింపు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. మొత్తము 173 ఖాళీ క్వార్టర్లు ఉండగా, ఫ్రెష్ అలాట్మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ల కొరకు 78 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, 22 మంది ఉద్యోగులు హాజరై, 21 మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు. వారికి త్వరలోనే క్వార్టర్ల కేటాయింపు పత్రాలు ఇస్తామని ఎస్వోటుజియం గుంజపడుగు.రఘుపతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రారెడ్డి, ఎన్.శ్రీనివాసరావు, డీ వై.పీ.ఎం. గుర్రం శ్రీహరి, క్వార్టర్ల విభాగం సిబ్బంది రమ్య, సదయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఆటోను ఢీకొట్టిన టాటా ఏసీ...పలువురికి గాయాలు

**సూర్య సెంటినరీ కాలనీ**

ప్రయాణికులను తీసుకువెళుతున్న ఆటోను టాటా ఏసీ ఢీ కొట్టిన ఘటన రామగిరి మండలం బేగంపేట ఎక్స్ రోడ్ రుచి బేకరీ ఎదురుగా చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే రత్నాపూర్ గ్రామానికి చెందిన కండే సంజీవ్ (35) సెంటినరీ కాలనీ మార్కెట్ నుండి బేగంపేట ఎక్స్ రోడ్ వద్దకు ఇద్దరు వ్యక్తులను తన ఆటోలో ఎక్కించుకొని వెళ్తుండగా సాయంత్రం 5 గంటల ప్రాంతంలో బెంగళూరు రుచి బేకరీ ఎదురుగా వెనకాలే వస్తున్న టాటా ఏసీ ఆటోను కుడివైపున ఢీ కొట్టి ఆగకుండా వెళ్ళిపోయింది.దీంతో ఆటో అక్కడే పల్టీ కొట్టి బోర్లపడగా ఆటోలో ఉన్న ఇద్దరి వ్యక్తులకు చిన్నపాటి గాయాలు కాగా,ఆటో డ్రైవర్ సంజీవ్ కు తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి రామగిరి పోలీస్ సిబ్బంది చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు.

## ఘనంగా ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

నగరంలోని శర్మ నగర్లో గల మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల బాలికల పాఠశాలలో గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల ప్రధానోపా ధ్యాయులు కట్ట వేణుగోపాల్ హాజరై, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిం చారు. మొదటగా పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన సరస్వతి మాత, గ్రంథాలయ పితామహుడు ఎస్సార్ రఘునాథన్ చిత్రపటాలకు పూల మాలలు వేసి జ్యోతి ప్రజ్వలన గావించి... పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని ప్రారంభించారు.. విద్యార్థులు ఏర్పాట్లు చేసినటువంటి పుస్తక ప్రదర్శనను తిలకించి పుస్తకాలకు సంబంధించిన వివరాలను విద్యార్థుల నుంచి అడిగి తెలుసుకున్నారు. వారోత్సవాలు భాగంగా పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన పలు పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ కట్ట వేణుగోపాల్ మాట్లాడుతూ... జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని మా పాఠశాలలో వారం రోజుల పాటు వివిధ కార్యక్రమాలను నిర్వహించా మని.. పుస్తక పఠనం ద్వారా విద్యుత్ తో పాటు విజ్ఞానం సమకూడ ుతుందని, ముఖ్యంగా పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే విద్యార్థులకు గ్రంథా లయాలు ఎంతో ఉపయోగంగా ఉంటాయని వారు తెలిపారు.ఈ కార్య్ర కమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కట్ట వేణుగోపాల్ తో పాటు, లైబ్రేరియన్ శ్రీలత, డి.డబ్ల్యు.ఓ. ఉమాదేవి, ఉపాధ్యాయులు అనూష, మహా లక్ష్మి, వనిత, అనిత, సంపూర్ణ,జ్యోతి, ప్రశాంత, సంధ్య, శారద, శృతి, అధ్యాప కులు, విద్యార్థులు ఉపాధ్యాయేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.